RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:99 SATURDAY ,SEPTEMBER 19,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :99 శనివారం, సెప్టెంబర్ 19, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## మాకు మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించండి

## కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

**తెలంగాణకు 2 లక్షల పీఎంఏవైజీ ఇళ్లు**
**తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం**

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు. తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు సీఎం కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కేంద్రమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు. తెలం గాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా రాష్ట్రానికి తొలి మిగతా2లో



Plot No.3-5-943, Shop No. 18, Ground Floor, Opp. Taj Mahal Hotel, Narayanaguda, HYDERABAD-500 029.

## భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వం చేయలేని విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా, ఏ ప్రభుత్వం చేయలేని గొప్ప పనిని మన తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చేసి చూపించింది. కోట్ల రూపాయల ఖర్చును సైతం లెక్కచేయకుండా, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఉచిత సన్న బియ్యం 2లో



## 22ఏ భూముల సమస్యలకు చెక్!

### హైలెవల్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

తెలంగాణ పత్రిక ప్రతినిధి :22ఏ భూములతో పాటు పలు భూ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్‌కుమార్ నేతృత్వంలో హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది మిగతా2లో



## రూ.లక్ష కోట్లలో వెయ్యి కోట్లు ఇస్తే చాలు సీఎం ఎక్కడంటే అక్కడ సంతకం పెడతా కేటీఆర్

### మా ఆస్తులు తీసుకొని రూ.వెయ్యి కోట్లు ఇవ్వు

### అక్టోబర్ 30కి తదుపరి విచారణ వాయిదా

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :ఫార్ములా–ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరయ్యారు. కేటీఆర్‌తో పాటు మరో ముగ్గురు నిందితులు కూడా నేటి విచారణకు వచ్చారు. కేసీఆర్‌ను ఎలా ఇబ్బంది పెట్టాలా అని ప్రభుత్వం చూస్తుందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టినా ఏం చేయలేరని అన్నారు. 2లో

## ఎల్‌నినో ఎఫెక్ట్ ఈ సీజన్‌లో వర్షం కురిసింది 54 రోజులే 333 మండలాల్లో తీవ్ర లోటు



**109 రోజులకు వర్షం కురిసింది 54 రోజులే**
**462 మండలాల్లో లోటు వర్షపాతం**
**ఆశించిన స్థాయిలో నిండలేదు**
**చెరువులపై తీవ్ర ప్రభావం**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : వర్షాలు లేక పంట సాగులో జాప్యంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. 109 రోజులకు 54 రోజులే వర్షం కురిసింది. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కరవై దయనీయ పరిస్థితులు మిగతా2లో



## ఎల్‌నినో పరిస్థితులపై తెలంగాణ అసెంబ్లీ తీర్మానం..

### రూ.20 వేల కోట్ల ప్యాకేజీ డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 18: తెలంగాణ శాసనసభలో ఎల్‌నినో తీవ్ర ప్రభావం, కరువు పరిస్థితులపై శాసనసభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికిమిగతా2లో

## సుప్రీంకోర్టుకు వెళ్లను

### దానం నాగేందర్ కీలక ప్రకటన

**అనర్హత వేటుపై హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపిన దానం**
**సుప్రీంకోర్టుకు వెళ్లే ఉద్దేశం లేదని స్పష్టీకరణ**
**ప్రజాక్షేత్రంలో, ఎన్నికల్లోనే పోరాడతానని వెల్లడి**
**పోరాటాల ద్వారానే ఈ స్థాయికి వచ్చానన్న దానం నాగేందర్**



తెలంగాణ పత్రిక :తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించే ఉద్దేశం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పును తాను గౌరవిస్తున్నట్టు పేర్కొన్న ఆయన, 2లో

## సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం



తెలంగాణ పత్రిక : సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మిగతా2లో

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం
- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు
- స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ




## తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్‌కు బడ్జెట్ ఉంది

హైదరాబాద్, సెప్టెంబర్ 18: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంశంపై బీజేపీ నేతలు మాట్లాడటం మానుకోవాలని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సూచించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని తెలిపారు. ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించామని, ఈ ఏడాది సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.25 వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు నిధుల కొరత లేదని, బడ్జెట్‌లోనే కేటాయింపులు ఉన్నాయని మంత్రి స్పష్టం మిగతా2లో

# మాకు మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించండి

తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు సీఎం కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారుతెలంగాణ రాష్ట్రానికి మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్?ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్?లో కేంద్రమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు. తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి శివరాజ్?సింగ్?కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్? యోజన పథకంలో భాగంగా రాష్ట్రానికి తొలి విడతలో 2 లక్షల ఇళ్లను కేటాయించిన సంగతి తెలిసిందే.

**తెలంగాణకు 2 లక్షల పీఎంఏవైజీ ఇళ్లు**

తెలంగాణలోని 11.56 లక్షల పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని సీఎం గతంలో కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, 2 లక్షలు మంజూరు అయ్యాయి. మిగిలిన 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై కేంద్రమంత్రికి వివరించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని, ఎల్‌నినో నేపథ్యంలో తాగు నీరు, విద్యుత్ కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం ఇవ్వాలని కోరారు.

**తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం**

దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు తెలంగాణలో సన్నబియ్యాన్ని విజయవంతంగా పంపిణీ చేస్తున్నట్లు సీఎం తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్‌ను రైతులకు అందించి ప్రోత్సహిస్తున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. ఎల్‌నినో నేపథ్యంలో రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 250 ఎకరాల్లో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించేందుకు సహకారం అందించాలని శివరాజ్?సింగ్?ను సీఎం కోరారు.

**హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం**

హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం జరుగుతండటంతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్? సింగ్ చౌహాన్? హైదరాబాద్?కు వచ్చారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అచ్చెన్నాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 22ఏ భూముల సమస్యలకు చెక్! హైలెవల్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

22ఏ నిషేధిత భూములతోపాటు ఇతర భూసంబంధిత సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక అడుగేసింది. ఈ మేరకు ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఉన్నత స్థాయి కమిటీకి సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను ఛైర్మన్‌గా నియమించింది. న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్?గాంధీ హనుమంతులను సభ్యులుగా ఉండనున్నారు. దీంతోపాటు 118 జీవో బాధితులకు ప్రభుత్వం ఉపశమనం కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎల్బీనగర్‌లో 9,700 ప్లాట్ల రెగ్యులరైజేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

**వారికి రేపటి నుంచి పట్టాల పంపిణీ**

భూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 12 అంశాల కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా ముందుకెళ్తోంది. దీంతో ఇతర భూసంబంధిత సమస్యలనూ వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీని ప్రకారం ఎల్బీనగర్‌లో జీవో నంబర్ 118 కింద అందిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం వల్ల ఆయా కాలనీల్లో నివసిస్తున్న 9,700కు పైగా కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ శనివారం నుంచే ప్రారంభమవుతుందని తెలిపింది. ఈ రెగ్యులరైజేషన్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన 12 అంశాల కార్యాచరణను 30 రోజుల్లో పరిష్కరించే దిశగా ముందుకెళ్తున్నాం. ఇందులో భాగంగా ఇవాళ మెమో జారీ చేశాం. 22ఏ కారణంగా ఎవరైతో ఇబ్బంది పడుతున్నారో, ఏ జీవో వల్ల రెగ్యులరైజేషన్ ఇతరత్రా పెండింగ్‌లో ఉన్నాయో వాటిని పరిష్కరిస్తున్నాం. 22ఏలో భాగంగా కొన్ని పనులు ఇప్పటికే కార్యరూపం దాల్చాయి. అందులో జీవో నంబర్ 118 కింద ఎల్బీనగర్లో 9,792 మంది ప్లాట్లు రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అక్కడి భూములకు సంబంధించి ఆ భూ యజమానులకు రేపటి నుంచే పట్టాల పంపిణీ చేయనున్నాం" - పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి

**సింగరేణి ఇళ్ల స్థలాలపై రేపే జీవో విడుదల**

సింగరేణి కాలనీ పరిధి ప్రాంతానికి సంబంధించిన భూ సమస్యలను కూడా పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు అక్కడ జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఈ మేరకు తగిన కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల మంత్రి శ్రీధర్?బాబుతో ఇవాళ చర్చలు జరిపి, రేపే జీవోను విడుదల చేస్తామని ప్రకటించారు. అదే సమయంలో సెక్షన్ 22ఏ కారణంగా హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ లేదా డీటీసీపీ వంటి సంబంధిత అధికారుల ద్వారా ఆమోదం పొందినప్పటికీ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన లేఅవుట్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లుగా ఈ లేఅవుట్ల రెగ్యులరైజేషన్ ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి శాసనసభ వేదికగా వెల్లడించారు.

# రూ.లక్ష కోట్లలో వెయ్యి కోట్లు ఇస్తే చాలు సీఎం ఎక్కడంటే అక్కడ సంతకం పెడతా

కసీఆర్‌ను ఎలా ఇబ్బంది పెట్టాలా అని ప్రభుత్వం చూస్తుందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టినా ఏం చేయలేరని అన్నారు. బీఆర్ఎస్‌లోని నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టాలనేదే కాంగ్రెస్ లక్ష్యంగా కనబడుతోందని మండిపడ్డారు. మేనిఫెస్టోను అమలు చేయడంపై కాకుండా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేశారని ఆక్షేపించారు. ఫార్ములా ఈ రేస్? కేసులో నాంపల్లి ఏసీబీ కోర్టు విచారణ అనంతరం కేటీఆర్? మాట్లాడారు.

**మా ఆస్తులు తీసుకొని రూ.వెయ్యి కోట్లు ఇవ్వు**

కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్? చెబుతున్నారని, ముఖ్యమంత్రి తమ ఆస్తులు తీసుకొని ఒక రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలని అన్నారు. ఆయనకు ఇదే తమ ఆఫర్ అని పేర్కొన్నారు. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతామని, రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలని అన్నారు. రూ.లక్ష కోట్లలో మిగిలిన రూ.99 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేయాలని పేర్కొన్నారు. ఆ డబ్బులతో రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, పంటలకు బోనస్ హామీలు అమలు చేయొచ్చన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆడబిడ్డలకు తులం బంగారం కూడా ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే తమపై కేసులు పెట్టారన్న ఆయన, తమను ఎంత ఇబ్బంది పెట్టినా తట్టుకుంటామన్నారు

హైదరాబాద్‌కు 70 కిలోమీటర్ల దూరంలో కేసీఆర్ ఎప్పుడో భూమి కొన్నారని కేటీఆర్ తెలిపారు. అప్పట్లో ఎకరా రూ.5 లక్షలు ఉన్నప్పుడే కేసీఆర్ భూమి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ వెయ్యి ఎకరాలు దోచుకున్నారని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. వెయ్యి ఎకరాలు అని చెప్పి ఇటీవల అసెంబ్లీలో కేసీఆర్‌కు 67 ఎకరాలే ఉన్నాయని రేవంత్‌రెడ్డే చెప్పారని గుర్తు చేశారు. 'రేవంత్‌రెడ్డి ఎన్ని కేసులు పెడతావో పెట్టుకో - ఏం చేయలేవ'ని హెచ్చరించారు.

**అక్టోబర్ 30కి తదుపరి విచారణ వాయిదా**

ఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్ నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరయ్యారు. నాంపల్లి కోర్టులో విచారణకు ఏ1 కేటీఆర్‌తో పాటు ఏ2 అరవింద్ కుమార్ (ఐఏఎస్), ఏ3 బి.ఎల్.ఎన్.రెడ్డి కూడా హాజరయ్యారు. విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణ అక్టోబర్ 30కి వాయిదా వేశారు. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణకు సంబంధించి హెచ్ఎండీఏ నుంచి సుమారు రూ.55 కోట్లను విదేశీ సంస్థలకు బదిలీ చేయడంపై ఏసీబీ అభియోగపత్రం దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ-రేస్ నిర్వాహణలో అవసరమైన అనుమతులు, ఆర్థిక విధివిధానాలు పాటించలేదని ఏసీబీ పేర్కొంది. ఏసీబీ ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకొని నిందితులకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఫార్ములా-ఈ రేసు కేసులో ఏ-1గా కేటీఆర్, ఏ-2గా ఐఏఎస్ అర్వింద్ కుమార్, ఏ-3గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బి.ఎల్.ఎన్.రెడ్డి, ఏ-4గా స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు ఉన్నారు. వ్యక్తిగత కారణాలతో గత విచారణకు కేటీఆర్ గైర్హాజరయ్యారు.కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మేనిఫెస్టో అమలుపై కాకుండా బీఆర్?ఎస్? నేతలను టార్గెట్ చేశారు. కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిందని ఆరోపిస్తున్న సీఎం, తమ ఆస్తులన్నీ తీసుకొని రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలు. రూ.లక్ష కోట్లలో మిగిలిన రూ.99 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేయండి. పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే తమపై కేసులు పెట్టారు"

# ఎల్‌నినో ఎఫెక్ట్ ఈ సీజన్‌లో వర్షం కురిసింది 54 రోజులే 333 మండలాల్లో తీవ్ర లోటు

ఈ ఏడాది ఎల్?నినో ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కరవై దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. నదులకు సరైన ప్రవాహాలు లేక జలాశయాలు అడుగంటాయి. చెరువులు వెలవెలబోతున్నాయి. పంట సాగులో జాప్యంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. సెప్టెంబరు 17వ తేదీ నాటికి పడాల్సిన సాధారణ వర్షపాతం 670 మి.మీ కాగా, 536.80 మి.మీ నమోదైంది. అలాగే వానకు వానకు మధ్య తీవ్రమైన అంతరం ఏర్పడటం కూడా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంది. శుక్రవారం శాసనసభలో 'ఎల్?నినో ప్రభావం - ప్రత్యామ్నాయ ఏర్పాట్లు' పేరుతో స్వల్పకాలిక చర్చ చేపట్టారు.

**109 రోజులకు వర్షం కురిసింది 54 రోజులే**

రాష్ట్రంలోని 18 జిల్లాల పరిధిలోని 333 మండలాల్లో తీవ్రమైన లోటు కొనసాగుతోంది. వీటిలో 13 జిల్లాల్లో అత్యంత దుర్భిక్షమైన పరిస్థితి నెలకొంది. జూన్? నుంచి సెప్టెంబరు 17 వరకు 54 వర్షం కురిసిన రోజులు నమోదయ్యాయి. 18 జిల్లాల పరిధిలో 50 రోజులలోపే వర్షం కురిసింది. జోగులాంబ గద్వాలలో అతి తక్కువగా 18 రోజులే వర్షాలుపడ్డాయి. జూన్ నుంచి ఆగస్టు వరకు రాష్ట్రంలో 219 మండలాల్లో వానకు వానకు మధ్య అంతరాలు నమోదయ్యాయి. వర్షాల లోటు, వాన అంతరాలతో రాష్ట్రంలో వరి సాగు ఆలస్యమైంది. వాన అంతరాలు దిగుబడిపై ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో పెద్ద చెరువులు 21,500 ఉన్నాయి. వీటిలో ఇప్పటివరకు పూర్తిగా నిండినవి 680 మాత్రమే. చుక్క నీరు కూడా చేరనివి 6,823 ఉన్నాయి.నష్టం జరగక ముందే ప్రమాదాన్ని గుర్తించడం, రైతుకు ముందుగానే వాతావరణ సమాచారం ఇవ్వడం, ప్రత్యామ్నాయ పంటలను సూచించడం, జల సంరక్షణ, ఉపాధిని కల్పించడం, సాధ్యమైనంత వరకు విద్యుత్?ను సమీకరించడం వంటి చర్యలను సర్కార్ తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

**462 మండలాల్లో లోటు వర్షపాతం**

ఎల్?నినో ప్రభావంతో నేల తడారిపోవడంతో నాటిన విత్తనాలు నేలలోనే మాడిపోతున్నాయి. మరిన్ని మొలకొచ్చినవి నేల వాలుతున్నాయి. రాష్ట్రంలో 78 మండలాల్లో ఇప్పటి వరకు చుక్క వాన పడలేదు. మొత్తం 462 మండలాల్లో లోటు వర్షపాతం కొనసాగుతోంది. రాష్ట్రంలో 133 మండలాల్లో సాధారణ స్థాయి నెలకొంది. జూన్? 1 నుంచి జులై 19 వరకు 254.3 మి.మీటర్ల సాధారణ వర్షపాతం కురవాల్సి ఉండగా, 170.7 మి.మీ మాత్రమే కురిసింది. ములుగు మినహా మిగిలిన జిల్లాల్లో 33 శాతం లోటు వర్షపాతం నమోదైంది. గతేడాది వానాకాలంలో జులై 19 నాటికి 204.3 మి.మీ.లు కురిసింది. ఈసారి 13 శాతం లోటు నమోదైంది.

**ఆశించిన స్థాయిలో నిండలేదు**

జులై, ఆగస్టులో కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో నదుల్లోకి ప్రవాహాలు వచ్చాయి. ఆ నీరు ప్రధానంగా ప్రాజెక్టులు, జలాశయాలకే పరిమితమైనట్లు చెరువుల నిల్వలు సూచిస్తున్నాయి. చిన్ననీటి వనరులకు తగినంతగా వరద నీరు చేరకపోవడంతో తెలంగాణలోని వేలాది చెరువులు ఆశించిన స్థాయిలో నిండలేదు. గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటితో పాటు భూగర్భ జలాలు పెంపునకు చెరువులు కీలక ఆధారం. వాటిలో తక్కువ నిల్వలు ఉండటం వ్యవసాయం రంగంపై గణనీయ ప్రభావం చూపుతున్నాయి. మిగిలిన వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువుల్లోకి నీరు చేరితేనే వేసిన పంటలు చేతికొచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

**చెరువులపై తీవ్ర ప్రభావం**

రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టులు, జలాశయాలతో పోలిస్తే చిన్ననీటి వనరులైన నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయి. ఎల్?నినో ప్రభావంతో చెరువులపై తీవ్ర ప్రభావం పడినట్లు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. గత రెండు నెలలో రాష్ట్రంతో పాటు ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురవడంతో కృష్ణా, గోదావరి నదుల్లోకి కొంత మేర వరద ప్రవాహాలు వచ్చాయి. ఫలితంగా ప్రధాన జలాశయాల్లోకి నీరు చేరింది. ఆ ప్రభావం చెరువులపై మాత్రం పెద్దగా కనిపించలేదు.

## తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్‌కు బడ్జెట్ ఉంది

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంశంపై బీజేపీ నేతలు మాట్లాడటం మానుకోవాలని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని తెలిపారు. ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించామని, ఈ ఏడాది సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.25 వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు నిధుల కొరత లేదని, బడ్జెట్‌లోనే కేటాయింపులు ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన కార్యాచరణను వేగవంతం చేయాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ముందుకు సాగాలంటే మహారాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం అవసరమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంలో బీజేపీ నేతలు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని.. కేంద్రాన్ని ఒప్పించాలని సూచించారు. తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడిస్తోందని చెప్పారు. నదీ జలాల వినియోగం, ప్రాజెక్టుల అనుమతులు, అంతరాష్ట్ర అంశాలపై సంబంధిత ప్రభుత్వాలు, సంస్థలతో చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో తుమ్మిడిహెట్టి అంశంలోనూ సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.

## సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో 'దండయాత్ర' చేపడతామని హెచ్చరించారు. ఆక్రమిత భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతామని స్పష్టం చేసిన బండి సంజయ్, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే రెండు పార్టీల అవినీతి, భూఆక్రమణలపై కఠిన విచారణ జరిపిస్తామని చెప్పారు.

## ఎల్‌నినో పరిస్థితులపై తెలంగాణ అసెంబ్లీ తీర్మానం..

రాష్ట్రంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయం అందించాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తీర్మానాలకు తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

**తీర్మానంలోని ముఖ్యమైన డిమాండ్లు ఇవే..**

కేంద్ర బృందం పర్యటన: రాష్ట్రంలో ఎల్‌నినో సృష్టించిన నష్టాలు, తీవ్రతను నేరుగా అంచనా వేయడానికి తక్షణమే ఒక కేంద్ర బృందాన్ని తెలంగాణకు పంపాలి. రూ. 20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ: ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేందుకు, పునర్నిర్మాణ చర్యల కోసం తెలంగాణకు రూ. 20 వేల కోట్ల ప్రత్యేక సహాయ ప్యాకేజీని మంజూరు చేయాలి. సహాయ నిధుల విడుదల: జాతీయ విపత్తు స్పందన నిధి (NDRF) నుంచి తగిన ఆర్థిక సాయం అందించడంతో పాటు, రాష్ట్ర విపత్తు స్పందన నిధి లో రావాల్సిన కేంద్ర వాటాను తక్షణమే విడుదల చేయాలి. ఉపాధి హామీ రోజుల పెంపు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న 125 రోజులకు అదనంగా మరో 50 రోజుల ఉపాధిని కల్పించాలి. ఈ అదనపు 50 రోజుల వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలి.

## సుప్రీంకోర్టుకు వెళ్లను

తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించే ఉద్దేశం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పును తాను గౌరవిస్తున్నట్టు పేర్కొన్న ఆయన, మీడియా సమావేశంలో తన తదుపరి నిర్ణయాన్ని వెల్లడించారు.ఎఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ, "ప్రజాక్షేత్రంలోనే, ఎన్నికల్లోనే అన్ని విషయాలు తేల్చుకుంటాం. నాకు ఎన్నికల్లో పోటీ చేయడం కొత్తేమీ కాదు. అనేక పోరాటాల ద్వారానే నేను ఈ స్థాయికి చేరుకున్నాను.

## భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వం చేయలేని విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

కోట్ల రూపాయల ఖర్చును సైతం లెక్కచేయకుండా, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఉచిత సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో పేద, మధ్యతరగతి అని తేడా లేకుండా ప్రతి ఇంట్లోనూ మునుపెన్నడూ లేనంతగా సంబరాలు వెల్లివిరుస్తున్నాయి. ప్రజలంతా ముక్తకంఠంతో మళ్ళీ మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. గత పాలకుల హయాంలో రేషన్ షాపుల్లో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినలేక, తక్కువ ధరకు బయట అమ్ముకుని మళ్ళీ కష్టపడి సంపాదించిన డబ్బుతో ఎక్కువ రేటు పెట్టి సన్న బియ్యాన్ని కొనుక్కోవాల్సి వచ్చేది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల కష్టాలను, వారి ఆత్మగౌరవాన్ని గుర్తించింది. ఎంత బడ్జెట్ భారం పడినా సరే పేదవారికి నాణ్యమైన ఆహారం అందించాలనే దృఢ సంకల్పంతో ఈ ఉచిత సన్న బియ్యం పథకాన్ని అమల్లోకి తెచ్చింది. దేశంలో ఏ ఒక్క రాష్ట్రం కూడా చేయని సాహసాన్ని మన రేవంత్ రెడ్డి సర్కార్ చేసి చూపిస్తోంది. ఈ రోజు రేషన్ దుకాణాల్లో నేరుగా ఉచితంగా సన్న బియ్యం అందడంతో సామాన్యుల ఆర్థిక భారం పూర్తిగా తగ్గి, ప్రతి ఇంటా చిరునవ్వులు నిండాయి. ఒకవైపు సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తూ రైతన్నను ఆదుకుంటూనే, మరోవైపు అదే సన్న బియ్యాన్ని కోట్లాది రూపాయల ఖర్చుతో ఉచితంగా పేదలకు అందిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలనలో సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రజలంతా ప్రశంసల జల్లు కురిపిస్తూ, రాబోయే రోజుల్లో కూడా మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారు.

# విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించేందుకు అల్పాహార కార్యక్రమం దోహదం

-హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ సమన్వయంతో విద్యార్థులకు అల్పాహారం
-ప్రతిరోజూ అల్పాహారంతో పాటు పాలు, రాగిజావ అందిస్తున్న ప్రభుత్వం
-విద్యార్థుల నుంచి అల్పాహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్
-విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్న జిల్లా కలెక్టర్
-కమాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 18 ( తెలంగాణ పత్రిక )





విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత సాధించేందుకు పాఠశాలల్లో నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమం దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి అల్పాహారం నాణ్యత, రుచి, పరిమాణంపై వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకున్నారు. విద్యార్థుల ఏకాగ్రతకు అల్పాహారం దోహదండుదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులు అల్పాహారం తీసుకోవడం వల్ల ఆకలి సమస్య లేకుండా చదువుపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పోషకాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ విద్యార్థులకు అల్పాహారంతో పాటు పాలు, రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అందించే అల్పాహారం నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతిరోజూ అందిస్తున్న అల్పాహారం ఎలా ఉంది, రుచిగా ఉంటుందా, పాలు లేదా రాగిజావ అందుతున్నాయా తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు వారి విద్యాభ్యాసానికి అవసరమైన అనుకూల వాతావరణం కల్పించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళా రైతులకు ఆయిల్‌పామ్ సాగుతో ఆర్థిక భరోసా

-హార్టికల్చర్ శాఖ సబ్సిడీకి అదనంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఆర్థిక సహాయం
-1 నుంచి 5 ఎకరాల భూమి కలిగిన అర్హులైన మహిళా రైతులకు అవకాశం
-అంతర పంటల సాగుతో మొదటి నాలుగేళ్లలోనూ ఆదాయం పొందే అవకాశం
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 18 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లాలోని ఒంటరి మహిళా రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించి, వారి జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హార్టికల్చర్ శాఖ ద్వారా ఆయిల్‌పామ్ మొక్కలు, అంతర పంటలు, డ్రిప్ పరికరాలపై నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి రూ.16,800 రాయితీ అందించబడుతుందని తెలిపారు. దీనికి అదనంగా రైతు వాటాగా చెల్లించాల్సిన మొత్తం లేదా రైతుకు అదనంగా అయ్యే ఖర్చును జిల్లా యంత్రాంగం ప్రత్యేక సహాయం కింద భరించనున్నట్లు పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన లేదా ఇతర కారణాలతో ఒంటరిగా జీవిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన మహిళా రైతులు, 1 ఎకరం నుంచి 5 ఎకరాల వరకు భూమి కలిగి ఉన్న వారు ఈ అదనపు ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన మహిళా రైతులు తమ గ్రామంలోని హార్టికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు హార్టికల్చర్ అధికారులు ఆయిల్‌పామ్ ఫీల్డ్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. అలాగే స్వయం సహాయక సంఘాల ద్వారా లేదా ఐడీఓసీలోని జిల్లా హార్టికల్చర్ అధికారి కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కలు పక్వానికి వచ్చే మొదటి నాలుగు సంవత్సరాల్లో ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా కూరగాయలు వంటి పంటలను సాగు చేసుకోవడం ద్వారా రైతులు తరచుగా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్‌పామ్ దిగుబడికి వచ్చిన అనంతరం నాలుగో సంవత్సరం నుంచి ఎకరానికి సంవత్సరానికి సుమారు రూ.1.50 లక్షల నుంచి రూ.2.00 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒంటరి మహిళా రైతులు తమకు ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్‌తో పాటు అంతర పంటల సాగు ద్వారా స్థిరమైన ఆదాయం పొందుతూ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలన్నదే ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. అర్హులైన మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్ సాగు ద్వారా తమ కుటుంబ జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

-వెదురు ఆధారిత ఉత్పత్తులతో ఉపాధి అవకాశాలను పెంపొందించాలి.
-ఐడిఓసీలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు.
-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18





ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్యఅతిథిగా పాల్గొని వెదురు పెంపకం, పర్యావరణ పరిరక్షణ, వెదురు ఆధారిత ఉత్పత్తుల ప్రాధాన్యతపై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ వెదురు వేగంగా పెరిగే సహజ వనరు మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించే మొక్క అని తెలిపారు. వెదురు పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు నేలకోతను నియంత్రించవచ్చని అన్నారు . ప్రకృతి వనరులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు వెదురు వంటి ఉపయోగకరమైన మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వెదురును ఇళ్ల నిర్మాణం, ఫర్నిచర్, కాగితం, హస్తకళలు, అలంకరణ వస్తువులు తదితర అనేక రకాల ఉత్పత్తుల తయారీలో వినియోగిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. వెదురు ఆధారిత ఉత్పత్తులకు మార్కెట్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కళాకారులు, చేతివృత్తిదారులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ నైపుణ్యాలకు ఆధునిక సాంకేతికత, డిజైన్‌లను జోడించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. వెనుకబడిన తరగతులకు చెందిన కళాకారులు, చేతివృత్తిదారులను వెదురు ఆధారిత ఉత్పత్తుల తయారీ వైపు ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వెదురు ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌పై అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం, సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా వెదురు ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని విజయలక్ష్మి ,మేదరి కుల సంఘ నాయకులు కొంటు శ్రీనివాస్, స్వరూప,సిందూజ,కళావతి, రమాదేవి, పిల్లి శీను, సోమయ్య, బొల్లం శ్రీనివాస్, ప్రవల్లిక, కళాకారులు, చేతివృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని సన్నిధిలో మంగళ గౌరీ, లక్ష్మీదేవి ప్రత్యేక పూజలు

- గణపతి మండపంలో ఆధ్యాత్మిక శోభ..
మహిళల కుంకుమార్చనలు
-భక్తులకు అన్నప్రసాద వితరణ

ఆత్మకూరు: సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శుక్రవారం మంగళ గౌరీ, లక్ష్మీదేవి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి మంగళహారతులు సమర్పించి, నైవేద్యాలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు వైద్య మనోజ్ ఆధ్వర్యంలో మంగళ గౌరీ, లక్ష్మీదేవి పూజలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తుల కోసం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా గణపతి మండపం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొంపెల్లి రవీందర్, కందకట్ల కుమారస్వామి, వెల్ది కపిల్, కొంపెల్లి మణికుమార్, మార్త రంజిత్, వెల్దే గణేష్, దాసరి శశాంక్, కృష్ణమూర్తి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# బూడిదగడ్డ మహాంకాళి ఆలయంలో దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18

భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని బూడిదగడ్డ బస్తీలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ మహాంకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆశ్వీయుజ శుద్ధ ప్రతిపద నుంచి విజయదశమి వరకు 2026 అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బూడిదగడ్డలోని శ్రీశ్రీశ్రీ మహాంకాళి అమ్మవారి దేవాలయం, శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత భాగ్యేశ్వర స్వామి పంచాయతన క్షేత్రం, శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవి క్షేత్రపాలిక అమ్మవారి ఆలయంగా భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రంగా కొనసాగుతోంది. ఆలయ చరిత్రను పరిశీలిస్తే, 1963లో పాశి కులస్తుల ఆధ్వర్యంలో మహాంకాళి అమ్మవారి ఆలయాన్ని నిర్మించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం 1995 నుంచి శ్రీ నరేంద్ర భవాని స్వామి ఆధ్వర్యంలో ఆలయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అమ్మవారి శక్తి విశేషాలతో భక్తుల పాలిట కొంగు బంగారంగా, ఆరాధ్య దైవంగా ఆలయం వెలుగొందుతోందని తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహించే దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలను ఈ ఏడాది కూడా భక్తుల సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్ణయించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని, తమ శక్తి మేరకు ధన, ద్రవ్య, వస్తు రూపంలో సహాయ సహకారాలు అందించి ఉత్సవాల నిర్వహణకు తోడ్పడాలని శ్రీ నరేంద్ర భవాని స్వామి కోరారు. భక్తుల సహకారంతో ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# సెప్టెంబర్ 18 ఆదివాసీలకు చీకటి రోజు

-తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18



మాట్లాడుతూ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగినది. తేదీ 18.9.1976 నా ఎమర్జెన్సీ సమయంలో బీసీ కులంలో ఉన్న లంబాడాలను ఎస్టీ జాబితాలో జీవో నెంబర్ 149/76 తో వారిని కేవలం విద్యలో మాత్రమే ఐదు శాతం రిజర్వేషన్ అవకాశం కల్పిస్తూ జీవో జారీ చేయడం జరిగిందని ఆ జీవో ను అడ్డుపెట్టుకొని లంబాడీలు అధిక సంఖ్యలో మహారాష్ట్ర ఒరిస్సా కర్ణాటక ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి ఎస్టీ రిజర్వేషన్ను పొందుతూ ఆదివాసులకు అందాల్సిన ఫలాలను దక్కకుండా చేస్తున్నారని అన్నారు . ఆదివాసీలకు రాజ్యాంగ బద్ధంగా అందాల్సిన విద్య ఉద్యోగా అవకాశాలను కొల్లగొడుతూ ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని, అందుకుగాను ఈరోజు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిరసన వ్యక్తం చేయడం జరిగినది .అటెండర్ నుండి ఐఏఎస్ వరకు కూడా ఉన్నత స్థాయి ఉద్యోగా ఫలాలు ఆదివాసీలకు అందకుండా లంబాడీలు అన్యాయం చేస్తున్నారని , ఆదివాసీలకు శుక్రవారం ఉద్యోగాలు కానీ, విద్యలో సీట్లు కానీ వచ్చే పరిస్తితి లేదని వాపోయారు,వారికి రాష్ట్ర ప్రభుత్వం ,కేంద్ర ప్రభుత్వం సహకారాలు అందిస్తూ ఆదివాసులకు విద్య ఉద్యోగ అవకాశాలు అందకుండా అందిన ద్రాక్ష లాగే చేస్తూ ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షులు పాయం లక్ష్మీనర్సు, జి ఎస్ ఎస్ రాష్ట్ర నాయకులు కరం ప్రశాంత్ ,సోయం సత్యనారాయణ ,తాటి పుల్లయ్య ,గుమ్మడిశెట్టి, మాడే రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# పాలజ్ గణేశుని దర్శనానికి భక్తుల పాదయాత్ర

ముధోల్:18సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)



కోరిన కోర్కెలు తీర్చే మహారాష్ట్ర లోని ప్రసిద్ధి గాంచిన పాలజ్ కర్ర వినాయకుని దర్శించుకోవడానికి ముధోల్ మండలంలోని బోరిగాం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య ఆధ్వర్యం లో ఆలయానికి పాదయాత్రగా శుక్రవారం బయలుదేరారు. ఈ సం దర్భంగా గ్రామం నుండి సుమారు 15 మంది యువకులు గణేశుని నామస్మరణ తో జై గణేశ్.. జై గణేశ్ అంటూ భక్తి శ్రద్ధలతో పాదయాత్ర కొనసాగించారు. దీంతో సర్పంచ్ మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా పాలజ్ గణేశుని దర్శించు కోవడానికి నియమ నిష్ఠలతో సుమారు..60 కిలో మీటర్ల వరకు పాదయాత్ర ను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయానికి చేరుకొని కర్ర వినాయకునికి ప్రత్యేక పూజలను చేసి మొక్కులను చెల్లించుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. పాదయాత్రగా వెళ్లిన వారిలో ఎర్రం సాయి బాబా, పుదరి దేవన్న, శ్రీను, సాయి, మహేష్,భోజన్న తోపాటు తదిత రులున్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆత్మకూరు, సెప్టెంబర్ 18: (తెలంగాణ పత్రిక):



నాగయ్యపల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు మాదాసి సూరయ్య (57) అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది, ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.4 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాసి సుదర్శన్, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోమటిపల్లిలో మహా అన్నదానం



మంగపేట, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):

మంగపేట మండలంలోని కోమటిపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం వైభవంగా, విజయవంతంగా ముగిసింది. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భక్తులు, గ్రామ ప్రజలకు అన్నదానం నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పగిడిపెల్లి సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఖుర్గుల మధర్, ఉప్పలయ్య, సైదులు, యాకయ్య, రాజ్‌కుమార్, అఖిల్, రామ్‌చరణ్, ప్రేమ్‌రాజ్, గారె విష్ణువర్ధన్, మల్యాల నరేష్‌కుమార్, లింగామల్ల నవీన్‌కుమార్, పురం సంపత్, దేవేందర్, గారె రఘు, గొడిశాల శివప్రసాద్, గొడిశాల రఘు, కోలుకుల ఉదయ్, ప్రేమ్, పగిడిపెల్లి గణేష్, మాస్, రాజేష్, గొడిశాల పవన్, వెర్పుల శ్రవణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళలు సరోజన, శోభ, మానస, నళిని, సరోజన, పురం సోమనర్సు, బూర్గుల సరోజన, శోభ, సలీమ, రాణితో పాటు కుల పెద్దలు ఊగుమల్ల మధర్, పులి సమయ్య, దుర్గం యాకయ్య, పురం సోమనర్సయ్య, గొడిశాల యాకుబ్, గొడిశాల శామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన కర్రీ నాగేంద్రబాబు



ములుగు, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):

ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సెక్రటరీ కర్రీ నాగేంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం పూర్తి కమిటీని ప్రకటించగా, మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన కర్రీ నాగేంద్రబాబుకు రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా సెక్రటరీగా అవకాశం లభించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నాగేంద్రబాబును శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో తెలియజేసేందుకు కృషి చేయాలని సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బడిశా ఆదినారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగినేని శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాపూర్ అంగన్వాడి కేంద్రం వరండాలో మందుబాబుల వీరంగం







-చిన్నారు విద్యార్థులకు భరోసా ఏదీ!
-పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా మారిన ఇంకుడు గుంత

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 18

చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలోని ప్రాథమిక కొన్నత పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి కేంద్రానికి చెందిన ఇమధ్యన అధికారులు జలసిరి కింద ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. దీంతో వర్షానికి గుంతనిండా నీళ్ల నిండడంతో పక్కనే అంగన్వాడి కేంద్రంకు వచ్చే చిన్నారులు ఆడుతూ పాడుతూ గుంత వద్దకు వెళ్లి పడే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆటలు ఆడుకుంటారు. ప్రమాదవశాస్తు ఈ గుంతలో పడే అవకాశం ఉన్నందున ఈ గుంతను తొలగించాలని లేదా ఇంకుడు గుంతను తొందరగా పూర్తి చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు. ప్రమాదం జరుగక ముందే గుంత మూసేసి జాగ్రత్త పడాలని అధికారులకు సూచించారు. కాగా అంగన్వాడి కేంద్రం మందుబాబులకు అడ్డగా మారిందని, కొంతమంది వ్యక్తులు రాత్రిపూట మద్యం తాగుతూ, మద్యం గిలాసలు, వాటర్ ప్యాకెట్లు, కాగితాలతో దర్శనమిస్తున్నట్లు గ్రామస్తులు మండిపడ్డారు. పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు లేకపోవడం ఒక్క సీసీ కెమెరా ఉన్న అది పనిచేయకపోవడం మందుబాబులకు అడ్డగా మారింది ఇలాంటి ద్విచరులకు పాల్పడిన వ్యక్తులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు అంగన్వాడి స్కూల్ అంటే చిన్నారుల దేవాలయం ఇలాంటి ప్రదేశాలలో మందు సీసాలు పడడం తెలివి లేని మూర్ఖులు చేసే పని అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు విద్యాలయాల ముందు ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వాడినైనా ఉపేక్షించేది లేదని గ్రామ సర్పంచ్ మన్నే బాలస్వామి ఉప సర్పంచ్ పెద్ద అక్బర్ పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్ పాలకవర్గ సభ్యులు హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల ఆశయాలను కొనసాగిద్దాం

-ఎం ఎల్ పి ఐ రెడ్ ఫ్లాగ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు

పాలకుర్తి,సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక):



శుక్రవారం రోజున పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మార్క్సిస్ట్ లేనినిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతూ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా జనగామ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.డి కాసిం రాష్ట్ర కమిటీ సభ్యులుకా సుధమల్ల భాస్కర్, చేతుల మీదుగా అక్టోబర్ 29, 30 తేదీలలో హైదరాబాదులో జరిగే పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన ఆవిష్కరించడం జరిగింది. ఖాసీం, భాస్కర్ మాట్లాడుతూ భూమి భుక్తి వెట్టి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని, ఆ పోరాటంలో జనగామ జిల్లా కీలకపాత్ర పోషించిందని ఆ పోరాట వీరుల ఆశయాలను మరవకుండా తెలంగాణ ప్రజానీకం ముందుకు తీసుకుపోవాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి బిజెపికి అసలు సంబంధమే లేదని అట్లాంటిది బిజెపి వాళ్ళ విమోచనమంటూ హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. త్యాగం కమ్యూనిస్టులది భోగం మతోన్మాదులది అయిపోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పైండ్ల యాకన్న, మిట్ట అంజన్న, జన సాంస్కృతిక కళామండలి జనగామ జిల్లా కార్యదర్శి ఎం.డి అబ్బాస్, రేండ్ల ఉమా, బీసీ మహిళ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు దుంపల లక్ష్మి, ఎండి నబీన్ సాబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్ రచించిన పుస్తకాన్ని ప్రభుత్వం వెంటనే నిషేదించాలి

-ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో నిరసన

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18.





నసుర్లాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ....డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని కించపరుస్తూ ఆయన పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కల్పిత నాయకుడు అనే పుస్తకాలను రచించిన వాటిని వెంటనే ప్రభుత్వం శాశ్వతంగా నిషేదించాలని బాన్సువాడ డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఊళ్లేంగ కిరణ్,మాల కుల సంగం అధ్యక్షులు ఊళ్లేంగ గంగారాం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట్ ప్రశాంత్ మాజీ ఏఎంసి చైర్మన్ ఎన్. నర్సింలు బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిబాబు బాన్సువాడ డివిజన్ సీనియర్ నాయకులు బొమ్మన్ దేవ్ పల్లి రెడ్డి లక్ష్మీ శ్రీనివాస్, రెడ్డి శ్రీనివాస్ నీరడి లక్ష్మణ్,మామిడి భూమయ్య నాచుపల్లి రాయసాయిలు, ఇబ్రహీంపేట్ శెట్లూరు సాయిలు, లక్ష్మణ్ సంఘ సభ్యులు చిన్న సంగయ్య, గైని భరత్ శివ సాయిలు కోర్రి వెంకటి, కోర్రిమామిడి సాయిలు, కిష్టయ్య మొగులయ్య వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మధు అంతక్రియలకు సర్పంచ్ మల్లేశం ఆర్థిక సాయం

పాపన్నపేట, సెప్టెంబర్ 18:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి గ్రామానికి చెందిన అవుసుల మధు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియ నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామ సర్పంచ్ ధారబోయిన మల్లేశం దృష్టికి వచ్చింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ మల్లేశం శుక్రవారం మధు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు, అంతక్రియల నిర్వహణకు తన వంతు సహాయం రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి సాయం అందించిన సర్పంచ్ మల్లేశానికి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పలువురు పేర్కొన్నారు.

# పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ప్రకటించాలి

**-జూలై 2023 నుంచి 41 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలి**

**-ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**- జి.తిరుపతిరెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు.**



**నంగునూరు, సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నివేదికను వెంటనే తెప్పించుకుని ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల శాఖ అధ్యక్షులు పొనమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ముండ్రాయి, పాలమాకుల, రాజగోపాల్‌పేట, బద్దిపడగ, సిద్దన్నపేట, మగ్దుంపూర్, నంగునూరు, అంక్షాపూర్, నర్మెట తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సత్వర నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా నిర్ణయించిన జేఏసీ సమావేశాన్ని ఈ నెల 21వ తేదీకి వాయిదా వేయడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీన పీఆర్సీ నివేదికను సమర్పించాలని కమిషన్‌ను ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం నివేదికను తెప్పించుకోకపోవడం బాధాకరమన్నారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని, జూలై 2023 నుంచి 41 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ అధికారిక మాస పత్రిక ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడు ఎస్.కనకయ్య మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాలో పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు అందకపోవడం ఆందోళనకరమన్నారు. దసరా పండుగలోగా పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను విడుదల చేసి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో విద్యా బోధనకు అనుకూలమైన మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి పూర్వ ప్రాథమిక తరగతులకు అవసరమైన తరగతి గదులను ఏర్పాటు చేయాలని టీపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. చిన్నారులకు పాఠశాల స్థాయి నుంచే నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలపైనా ప్రభుత్వ దృష్టి పెట్టాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు బదిలీల అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారికి క్రమబద్ధమైన వేతన శ్రేణులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కేజీబీవీలో వార్డెన్‌లను నియమించాలని కోరారు. రాత్రి విధులు నిర్వహించే ఉపాధ్యాయులు నిరంతరం అదనపు భారం మోపకుండా విధి నిర్వహణలో తగిన విశ్రాంతి సమయం కల్పించాలని కోరారు. రాత్రి విధులు పూర్తయిన తర్వాత 24 గంటలు దాటకుండా తిరిగి విధులకు హాజరు కావాల్సిన పరిస్థితిని నివారించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుంచి స్పందన లభించింది. పాఠశాలల వారీగా ఉపాధ్యాయుల సమస్యలను సేకరించి, వాటిని సంఘం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.సత్యనారాయణ, మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి. నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుశీల, రవీందర్‌రెడ్డి, తిరుపతి, రాజు, నగేశ్, కన్యాలాల్, రాజిరెడ్డి, రాంగోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ పి.రాజు, అనిత, అంబిక, శశికళ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం







**-విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఇల్లందు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి**

**-13వ వార్డు కౌన్సిలర్, జననేత దండు సారయ్య**

**తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ ఇంచార్జి(సెప్టెంబర్18):** గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో కౌన్సిలర్ దండు సారయ్య స్వతహాగా తన ఇంటివద్ద ఏర్పాటు చేసుకున్న గణేషుడి మండపం వద్ద శుక్రవారం మధ్యాహ్నం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మేరకు తొలుతగా వినాయకుడికి జననేత, కౌన్సిలర్ దండు సారయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్యమనేత దిండిగల రాజేందర్, 18వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ పాబోలు స్వాతికిరణ్ దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరవగా దండు సారయ్య శాలువాలతో సత్కరించారు. అనంతరం దండు సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో హాజరవగా దండు సారయ్య భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా జననేత దండు సారయ్య మాట్లాడుతూ..వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజలందరినీ ఒకేవేదికపైకి తీసుకొచ్చే సామాజిక వేడుకలుగా ఉండాలని హితవు పలికారు. అన్నిదానాల కన్నా అన్నదానమే మిన్న అని నేడు నా చేతులమీదుగా చేసిన అన్నదానానికి ప్రతిఏడులానే ఈ ఏడాది కూడా భారీసంఖ్యలో హాజరైన నావార్డు ప్రజలు, భక్తులు, ఇల్లందు పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతికిరణ్, నాయకులు అబ్దుల్ నబీ, యువకులు రాజు, దండు సారయ్య అనుచరులు, వార్డుప్రజలు, ఉత్సవ కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేతనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు






**పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18.** పోతంగల్ మండలంలోని చేతనగర్ అంగన్వాడి కేంద్రంలో టీచర్ దుర్పతిబాయి ఆధ్వర్యంలో వెయ్యి రోజుల పోషక ఆహార వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆకుకూరలు బాలమృతం కూరగాయలను చిరుధాన్యాలను అధికంగా తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లికి పుట్టబోయే బిడ్డ బరువుతో జన్మనిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ దుర్పతిబాయి పంచాయతీ వార్డు మెంబర్ నక్కేవార్ సంగీత పిల్లల తల్లులు మౌనిక రాణి శ్రీలత బాలింతలు శకుంతల సావిత్రి గ్రామ యువకులు విజయ్ మధు సాయిలు మారుతి తదితరులు పాల్గొన్నారు.

## సందీప్‌ను పరామర్శించిన కుడుముల లక్ష్మీనారాయణ



**మంగపేట, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):** మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకుడు ముప్పారాపు సందీప్ ఇటీవల కంటి ప్రమాదానికి గురై ఆపరేషన్ చేయించుకున్నారు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందీప్‌ను బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ శుక్రవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా సందీప్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కుడుముల లక్ష్మీనారాయణ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అండగా ఉంటామని తెలిపారు. సందీప్ త్వరగా కోలుకుని తిరిగి ప్రజా, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూట్టో, చల్లగురుగుల తిరుపతి, పంజాల సత్యం, గుడివాడ శ్రీహరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న కుడుముల లక్ష్మీనారాయణ



**మంగపేట, సెప్టెంబర్,18(తెలంగాణ పత్రిక):** మండలం కమలాపురం గ్రామంలోని వినాయక మండపం వద్ద వెంకట చెన్నయ్య చారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం వినాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, గ్రామ ప్రజల ఐక్యతతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించడంతో పాటు సేవా కార్యక్రమాలకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుడుముల లక్ష్మీనారాయణతో పాటు నాయకులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, పార్టీ నాయకులు చల్లగురుగుల తిరుపతి, యాస నాగేందర్ రెడ్డి, నర్సింహులు, పంజాల సత్యం, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నప్రసాద వితరణ



**పాలకుర్తి, సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక):** పాలకుర్తి శాంతినగర్‌లో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పాలకుర్తి గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం



**పాపన్నపేట, సెప్టెంబర్ 18:(తెలంగాణ పత్రిక)** మండల కేంద్రమైన పాపన్నపేటలోని కుమ్మరి గైన్ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా స్నేహా యూత్ అధ్యక్షుడు బెస్త ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగ సందర్భంగా విఘ్నేశ్వరుడి మండపాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని గణనాథుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఉప్పరి యోగేష్, కోశాధికారి రఘుపతి గంగాధర్, సలహాదారు శాంతాపురం కిరణ్, యూత్ సభ్యులు భూపతి హనుమంతు, బెస్త శ్రీశైలం, రాజు, రఘుపతి రాములు తదితరులు పాల్గొన్నారు.

## వంట సిబ్బంది పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

-కేజీబీవీ, ఆదర్శ పాఠశాల వసతి గృహాల్లో ఖాళీలు
-ఈ నెల 22లోపు దరఖాస్తు చేసుకోవాలి
- నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి

నంగునూరు, సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వంట సిబ్బంది పోస్టులను భర్తీ చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. నర్మెట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సహాయక వంట మనిషి పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అక్కెనపల్లి ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో ప్రధాన వంట మనిషి పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఈ పోస్టుల భర్తీకి అర్హత కలిగిన మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాన వంట మనిషి పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి అని తెలిపారు. సహాయక వంట మనిషి పోస్టుకు ఏడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తుదారుల వయస్సు 25 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న మహిళలు తమ ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు, ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఈ నెల 22వ తేదీలోపు సంబంధిత వసతి గృహాల్లో సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యాలయాల్లో రబ్బీ బాల్స్ అందజేత









పాలకుర్తి సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక):

జనగాం జిల్లా రబ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలలు , కళాశాలల్లో జిల్లా రబ్బీ అసోసియేషన్ చైర్మన్ పుస్కూరి శ్రీనివాస్ రావు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు రబ్బీ క్రీడ అభివృద్ధికి అసోసియేషన్ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా రబ్బీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి కోసం వెళ్ళి విద్యుత్ షాక్ తో మహిళ మృతి

పాపన్నపేట, సెప్టెంబర్ 18:(తెలంగాణ పత్రిక)



త్రాగు నీటి కోసం వెళ్ళి ప్రమాద వశత్తు బోరు బావి పై పడి విద్యుత్ షాక్ గురై మహిళ మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండలంలోని చీకోడ్ గ్రామంలో శుక్రవారం వెలుగు చూసింది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.బద్దం శోభరాణి (51)వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం తమ వ్యవసాయ క్షేత్రంలో పనులు చేపట్టెందుకు వెళ్ళి పొద్దాస్తమానం పని చేస్తూ అలిసిపోయి గొంతు తడుపు కునేందుకు త్రాగు నీటి కోసం ప్రక్కనే ఉన్న మరొకరి వ్యవసాయ క్షేత్రం లోని బోరుబావి వద్దకు చేరుకొని నీరు త్రాగెందుకు వెళ్ళి ప్రమాద వశత్తు బోరు బావి పై పడడంతో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే కుటింబికులకు సమాచారం అందివ్వడం తో కుటింబికులు వెళ్ళి వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందివ్వడం తో పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతురాలు కుమారుడు సంపత్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతురాలికి ఒక కుమారుడు సంపత్ రెడ్డి ఉన్నారు.

## రూ.14 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పాల్వంచ హాస్టల్ వార్డెన్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ హాస్టల్ వార్డెన్ లంచం తీసుకుంటూ గిరిజన సంక్షేమ శాఖకు చెందిన హాస్టల్ వార్డెన్ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం (ఎస్ఎన్‌పురం) ఎస్టీ బాలుర హాస్టల్‌లో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది.ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ ఎస్టీ బాలుర హాస్టల్‌లో వార్డెన్/రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బుక్యా వాలుసింహ సత్యనారాయణపురం ఎస్టీ బాలుర హాస్టల్‌కు ఇన్‌చార్జిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదుదారురాలు ఆగస్టు 2026లో ఆరు రోజుల పాటు విధులకు గైర్హాజరైన విషయాన్ని అనధికార గైర్హాజరుగా నమోదు చేయకుండా ఉండటంతో పాటు, భవిష్యత్తులో ఆమె సర్వీసులో ఇబ్బందులు కలగకుండా చూడడం, జీతం బిల్లుల తయారీలో ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ పేర్కొంది.మొదట రూ.15,000 లంచం డిమాండ్ చేసిన వాలుసింహ.. బేరసారాల అనంతరం రూ.14,000కు ఒప్పుకున్నట్లు ఏసీబీ తెలిపింది. శుక్రవారం సత్యనారాయణపురం ఎస్టీ బాలుర హాస్టల్‌లో ఫిర్యాదుదారుడి నుంచి రూ.14,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ ఖమ్మం రేంజ్ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్ము రూ.14,000ను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి రెండు చేతులకు నిర్వహించిన రసాయన పరీక్షల్లో పాజిటివ్ ఫలితం రావడంతో చేతులు గులాబీ రంగులోకి మారినట్లు అధికారులు తెలిపారు. అధికారిక విధులను సక్రమంగా నిర్వర్తించకుండా అక్రమ ప్రయోజనం పొందేందుకు లంచం స్వీకరించినట్లు ఏసీబీ పేర్కొంది. నిందితుడిని అరెస్ట్ చేసి వరంగల్‌లోని ఎస్ పి ఈ ఒ ఏసిపి కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు తెలిపింది. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఫిర్యాదుదారుడి భద్రత దృష్ట్యా ఆయన/ఆమె పేరు, ఇతర వివరాలను ఏసీబీ అధికారులు వెల్లడించలేదు. లంచం అడిగితే 1064కు ఫిర్యాదు చేయండి ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే తెలంగాణ ఏసీబీని వాట్సాప్: 9440446106, ఏ సి బి ద్వారా కూడా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యమైన ప్రజా ప్రదేశాల్లో ఏసీబీ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుదారు/బాధితుడి పేరు, వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

## నాగుపాము కాటుతో మహిళ మృతి

-బాత్ రూంలోకి వెళ్లగా పాము కాటు.
-చికిత్సకు తరలించేలోపే మృతి

నంగునూరు, సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక):

నాగుపాము కాటుకు గురై ఓ మహిళ మృతి చెందిన విషాద ఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పసుపుల సుశీల (52) శుక్రవారం ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు బాత్‌రూంలోకి వెళ్లింది. అప్పటికే అక్కడ ఉన్న నాగుపాము సుశీలను కాటువేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాము కాటుకు గురైన సుశీల తీవ్ర అస్వస్థతకు గురయ్యింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ పరిస్థితి విషమించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో బద్దిపడగ గ్రామంలో విషాదఛాయలు



అలుముకున్నాయి. మృతి చెందిన పసుపుల సుశీలకు భర్త యాదయ్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న సుశీల మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబానికి సుశీల మృతి తీరని లోటుగా మారింది. పాము కాటుకు గురికాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇళ్ల పరిసరాలు, మరుగుదొడ్లు, బాత్‌రూంలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చీకటి ప్రదేశాల్లోకి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని



గ్రామ సర్పంచి మంద లక్ష్మి రాజు సూచించారు.

## పాలిటెక్నిక్ పరీక్షలు వాయిదా

-విద్యార్థుల నిరసనల నేపథ్యంలో నిర్ణయం

నంగునూరు, సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాలిటెక్నిక్ లో నిర్వహించాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ విషయాన్ని సిద్దిపేట జిల్లా రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు బూరం అభినవ్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ సంస్థ కార్యదర్శి పుల్లయ్య ఆదేశాల మేరకు పరీక్షలను వాయిదా వేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించాల్సిన మొదటి మధ్యంతర పరీక్షలు వాయిదా పడ్డాయి. రెండో, మూడో సంవత్సరం విద్యార్థులకు నిర్వహించాల్సిన రెండో మధ్యంతర పరీక్షలనూ వాయిదా వేశారు. పాలిటెక్నిక్‌లను నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేయవద్దని విద్యార్థులు కోరుతున్నారు. జీవో నంబరు 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లతో విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. పలు చోట్ల నిరసనలు చేపట్టారు. ధర్నాలు నిర్వహించారు. విద్యార్థుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ సంస్థ కార్యదర్శి తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. వాయిదా పడిన పరీక్షల కొత్త తేదీలను తరువాత ప్రకటించనున్నట్లు ప్రధానాచార్యుడు అభినవ్ తెలిపారు. విద్యార్థులు తదుపరి పరీక్షల తేదీల కోసం కళాశాల నుంచి వెలువడే అధికారిక ప్రకటనలను గమనించాలని సూచించారు.

## జీవో 97ను రద్దు చేయాలి

-వంటావార్పుతో పాలిటెక్నిక్ ఉద్యోగుల వినూత్న నిరసన
-రాజగోపాలపేటలో నల్లబ్యాడ్జీలతో 31వ రోజు భోజన విరామ నిరసన

నంగునూరు, సెప్టెంబర్ 18:

ప్రభుత్వ పాలిటెక్నిక్ లను నైపుణ్య విశ్వ విద్యాలయంలో విలీనం చేసే ఉద్దేశంతో జారీ చేసిన జీవో నంబరు 97ను వెంటనే రద్దు చేయాలని పాలిటెక్నిక్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. జీవోను రద్దు చేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉద్యోగులు శుక్రవారం కళాశాల ఆవరణలో వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ లను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. జీవో నంబరు 97 వల్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ఉనికికి ముప్పు ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. జీవో నంబరు 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని వారు తెలిపారు. అయితే కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నారే





తప్ప జీవోను రద్దు చేస్తామని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించడం లేదని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో దశలవారీగా నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వైఖరి సరికాదు

రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించారు. శుక్రవారం 31వ రోజు భోజన విరామ నిరసన నిర్వహించారు. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేనను కలిసేందుకు వెళ్లిన ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులతో అనుచితంగా ప్రవర్తించారని ఉద్యోగులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై కమిషనర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి సంఘానికి కమిషనర్ కన్వీనర్‌గా ఉన్నారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో తమ సమస్యలను వివరించేందుకు ఆమెను కలిసేందుకు వెళ్లామని పేర్కొన్నారు. తమ అభ్యంతరాలు, వివరణలను పూర్తిగా తెలుసుకోకుండానే తమతో అనుచితంగా మాట్లాడారని ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా కమిషనర్ తమను ఉద్దేశించి చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. కమిషనర్ తన వైఖరిని మార్చుకోవాలని కోరారు. ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### నిరసనలు కొనసాగిస్తాం

జీవో నంబరు 97 రద్దుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఉద్యోగులు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలను నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. జీవో నంబరు 97ను రద్దు చేసే వరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# శిష్యుడి విజయమే గురువుకు అతిపెద్ద గౌరవం

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18:





విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. శిష్యుడి విజయం గురువుకు దక్కే అతిపెద్ద గౌరవమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ట్రస్మా గ్రేటర్ కుత్బుల్లాపూర్' ఆధ్వర్యంలో శుక్రవారం 125వ డివిజన్ గాజులరామారంలోని పద్మావతి కన్వెన్షన్‌లో నిర్వహించిన 'గురు సన్మాన్ పురస్కార్--2026' కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 75 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 150 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు క్రమశిక్షణ, విలువలను నేర్పిస్తూ వారి భవిష్యత్తును బంగారుమయం చేయడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్న వారిపై విద్యార్థులను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత రెట్టింపైందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.రామేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులుగౌడ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కోశాధికారి గిరిబాబు, అనిల్, కోల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కైతి శ్రీనివాసరెడ్డి, గడ్డమీది బాలరాజ్, భూపతిరెడ్డి, సీహెచ్.నరసింహులుగౌడ్, ఆంజనేయులు, మహేందర్‌రెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, పాఠశాలల ప్రతినిధులు, పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు విజయ్‌రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి బరిలో జూపల్లి భాస్కర్‌రావు పేరు

**-బీఆర్ఎస్ నుంచి పోటీపై ఆసక్తి.. రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ**

**-సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతున్న జూపల్లి భాస్కర్ రావు**

తెలంగాణ పత్రిక కల్వకుర్తి, సెప్టెంబర్ 18:

కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయాల్లో వెల్దంద పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు పేరు మరోసారి చర్చకు వస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో చురుకైన నాయకుడిగా కొనసాగుతున్న ఆయన వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నుంచి పోటీ చేయాలనే ఆసక్తితో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.వెల్దంద సింగిల్ విండో చైర్మన్‌గా కొనసాగుతున్న జూపల్లి భాస్కర్‌రావు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఇటీవల కూడా వెల్దంద మండలంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి.



**బీఆర్ఎస్ నుంచి అవకాశం వస్తే పోటీకి సిద్ధం?**

కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న జూపల్లి భాస్కర్‌రావు, పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పిస్తే వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థిగా బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఇప్పటివరకు బీఆర్ఎస్ అధిష్ఠానం ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించలేదు.ఇటీవల కల్వకుర్తిలో జరిగిన బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం లోనూ జూపల్లి భాస్కర్‌రావు పాల్గొన్నట్లు వార్తా కథనా లు పేర్కొన్నాయి. దీంతో ఆయన రాజకీయంగా నియోజకవర్గంలో మరింత చురుకుగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**డీలిమిటేషన్ జరిగితే సమీకరణాలు మారే అవకాశం...**

రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగితే కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయ సమీకరణాల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందన్న చర్చ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌లో కల్వకుర్తి టికెట్ కోసం ఆశావహుల సంఖ్య, వారి రాజకీయ కార్యకలాపాలు కూడా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.జూపల్లి భాస్కర్‌రావుకు పార్టీ అధిష్ఠానంతో ఉన్న రాజకీయ సంబంధాలు, నియోజకవర్గంలో ఆయనకు ఉన్న పరిచయాలు, ప్రజా కార్యక్రమాల్లో చురుకుదనం వంటి అంశాలు ఆయన అనుచరుల్లో ఆశలు పెంచుతున్నాయి. అయితే తుది నిర్ణయం మాత్రం బీఆర్ఎస్ అధిష్ఠానం తీసుకోవాల్సి ఉంటుంది.కల్వకుర్తి నుంచి బీఆర్ఎస్ టికెట్ ఎవరికి దక్కుతుంది? ఆశావహుల జాబితాలో జూపల్లి భాస్కర్‌రావుకు చోటు ఉంటుందా? అన్నది రానున్న రాజకీయ పరిణామాలపై ఆధారపడి ఉంది.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా గొట్టిముక్కుల

**-ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సమిష్టిగా కృషి చేయాలి**

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ,సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్లాస్టిక్ రహిత గ్రామ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామపంచాయతీ చేపడుతున్న చర్యలను అభినందించారు. గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. కమ్యూనిటీల వారీగా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు కొనుగోలు చేసి, వివిధ శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో వాటిని వినియోగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తద్వారా పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని తగ్గిస్తున్నట్లు వివరించారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామపంచాయతీకి తీసుకువచ్చి అందజేసేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీకి తీసుకువచ్చి అందజేసే వారికి ప్రోత్సాహకంగా స్టీల్ వాటర్ బాటిళ్లను అందిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా, ఐకేపీ సంఘ భవనంలో కమ్యూనిటీ కార్యక్రమాల కోసం నిత్య వినియోగానికి ఒక దాత 300 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఆరు మహిళా సంఘాలకు కోటి రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలు కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ ద్వారా ఆరు మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద మొత్తం కోటి రూపాయల రుణాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా రుణాలకు సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంఘాల ప్రతినిధులకు అందజేశారు. మహిళా సంఘాలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆదాయాభివృద్ధి కార్యకలాపాలను చేపట్టి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, గొట్టిముక్కుల గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చేపడుతున్న చర్యలు అభినందనీయమని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ఒక్కరి బాధ్యత కాదని, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నీరు, నేల, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ప్లాస్టిక్‌కు నో చెప్పండి వ్యాధులను నివారించండినీరు, నేల, పర్యావరణాన్ని పరిరక్షించండ అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. గొట్టిముక్కుల గ్రామంలో చేపడుతున్న కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, మరింత మందిని భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో అవగాహన కార్యక్రమం ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించే స్కిట్‌ను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్, అధికారులు అభినందించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి ప్రతి ఇంటికి జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా పునర్వినియోగ జూట్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఆర్డీఏ పీడీ దామోదర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, డీఎల్‌పీఓ శ్రీనివాస్, కెనరా బ్యాంక్ అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18.



కోటగిరి మండల కేంద్రంలోని బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో టీచర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వార్డు మెంబర్ సంధ్యారాణి హాజరై చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ఆమె చేతుల మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా టీచర్ మాట్లాడుతూ.... 1000 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక ఆహార వారోత్సవాల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ బాలింతలు ఆకుకూరలను బాలామృతము చిరుధాన్యాలను అధికంగా తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. వారికి పుట్టబోయే బిడ్డ బరువుతో జన్మనివ్వడం జరుగుతుందని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి ఆయమ్మ సునీత పిల్లల తల్లులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యల పైన గజగట్లపల్లి గ్రామాన్ని సందర్శించిన డిఎల్పిఓ యాదయ్య

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)



చిన్నశంకరంపేట మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో ని పటేల్ కుంటను మెదక్ డివిజనల్ పంచాయతీ అధికారి యాదయ్య శుక్రవారం పరిశీలించారు.కుంట నిండటంతో నీళ్ళు రోడ్డు పై రావడంతో ఇట్టి విషయం సర్పంచ్ బండారు నాగభూషణండీఎల్పీఓ యాదయ్య దృష్టికి తీసుకపోగా అక్కడే ఉన్న ఏఈ వాసుదేవరావుకు సైడైరెన్స్ ఏర్పాటు చేయాలని ఇర్గేషన్ ఈఈతో మాట్లాడి పనులు చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శి సంతోష్ కి పలు సూచనలు చేశారు, తరువాత డంపింగ్ యార్డ్, శ్మశాన వాటిక , నర్సరీ నిర్వహణ పరిశీలించడం జరిగింది, గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది.వీరితో పాటు గ్రామ సర్పంచ్ బండారి నాగభూషణం, ఉపసర్పంచ్ బర్మాల రాజు,గిరికల యాదగిరి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ గణేష్ వద్ద అన్నదాన కార్యక్రమం



ఓదెల సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

ఓదెల మండలం లోని హరిపురం గ్రామంలోని శివాజీ నగర్‌లో కొలువుదీరిన లంబోదర యూత్ గణేష్ మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకున్న అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మరబోయిన పర్వతాలు యాదవ్, అట్టేపల్లి రాజు, బేరం అనిల్, సింగారపు కుమార్, ఆసరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో అన్నదాన కార్యక్రమం



ఓదెల సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

ఓదెల మండలం లోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో సర్పంచ్ దంపతులు పిట్టల సరిత రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల 5 రోజు సందర్భంగా గణపతి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాదగిరి స్వామి బండి రాజ్ కుమార్ తూడి సతీష్ రాయల ప్రశాంత్ దావల్ల ప్రవీణ్ అనవేనా సంతోష్ జుజ్జుర్ అనిల్ లింగయ్య కొమురయ్య రాజు గ్రామస్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసన్న స్వీకరించినారు.

## వినాయకుడికి వీడ్కోలు మళ్లీ రావయ్య గణపయ్య

తానూర్:18సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండలంలోని సింగాన్ గావ్,నందిగామ్,కొలూర్,కొలూర్ తాండా, కళ్యాణి, కుప్టి, దాగం, వడ్గాం,జౌలా(కే), ఆయా గ్రామాలలో ఐదు రోజులపాటు విశేష పూజలు అందుకున్నా గణనాథుని శుక్రవారం నిమజ్జనం చేశారు. రంగురంగుల కాగితాలు,పూలు, విద్యుత్ దీపాలు, అలంకరించిన వాహనాల్లో విగ్రహాల శోభాయాత్ర నిర్వహించారు. డప్పు చప్పుళ్ల భజనలు, డీజే ల మధ్య కోలాటం, డ్యాన్సులు, భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు.బ్యాండు మేళాలకు అనుగుణంగా యువతి యువకులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆయా గ్రామాలలో మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై షేక్ జుబేర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గణేష్ నవరాత్రుల సందర్భంగా కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం

ఓదెల సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక



ఓదెల మండలం హరిపురం గ్రామంలో గుండేటి రజిత--ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ మరియు అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, యువత, భక్తులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా వినాయక స్వామి మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామానికి శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుంకుమ పూజ అనంతరం భక్తులు మరియు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా గుండేటి రజిత--ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసి పండుగలు, పూజా కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## వినాయకుడి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలి

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18:

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 125వ డివిజన్ గాజులరామారంలో చైతన్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. ప్రథమ పూజ్యుడైన విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చైతన్య వెల్ఫేర్ సొసైటీ సభ్యులు లక్ష్మణ్, శివకుమార్ (లడ్డూ), అఖిల్ సాయినాథ్, రాజశేఖర్, చైతన్య, మహేష్ కుమార్, నిఖిల్, బాబి, మురళీకృష్ణ, బంటి, చింటూ, మల్లికార్జున్, విజయ్ కుమార్, నరేష్‌తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గొట్టిముక్కులలో చేయూత పెన్షన్ దరఖాస్తుల లను పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామంలో చేయూత పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. చేయూత పెన్షన్ పరిశీలనలో భాగంగా డి వి ఓ యాప్ ద్వారా వితంతు పెన్షన్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తుదారుల వివరాలు, సంబంధిత ధ్రువపత్రాల పరిశీలన అనంతరం యాప్‌లో వివరాలను నమోదు చేసి అప్‌లోడ్ చేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుల పరిశీలన, ఆన్‌లైన్ అప్‌లోడ్ ప్రక్రియను నిర్ణీత విధానంలో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డి వి ఓయాప్ ద్వారా వితంతు పెన్షన్ దరఖాస్తుల పరిశీలన, ఆన్‌లైన్ అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# చిన్ననాటి స్నేహితుల ఆర్థిక భరోసా

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) సెప్టెంబర్ 18



కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామంలో చిన్ననాటి స్నేహానికి, మానవత్వానికి ప్రతీకగా చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు (2004 బ్యాచ్) తమ స్నేహితుడు, ఇటీవల మృతి చెందిన మొహమ్మద్ అలీ కుటుంబానికి అండగా నిలిచారు. గత నెల పంజుగుల సోలార్ డ్యూటీలో విధులు నిర్వహిస్తూ మొహమ్మద్ అలీ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన చిన్ననాటి స్నేహితులు, 2004 పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు. అందరూ కలిసి రూ.40,000 ఆర్థిక సహాయాన్ని సేకరించి అలీ కుటుంబ సభ్యులకు అందజేశారు.అంతే కాకుండా స్నేహితుల్లో ఒకరైన దండుగుల వెంకటేష్ పెద్ద మనసుతో ముందుకు వచ్చి అలీ కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా నిలిచేందుకు నిర్ణయించుకున్నారు. అలీ కుమార్తెకు 18 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు తన ఖాతా నుంచి ప్రతి నెలా నిర్ణీత మొత్తాన్ని జమ అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం రూ.20,000 వరకు అలీ కుమార్తె లేదా కుటుంబ సభ్యుల ఖాతాలో జమ అయ్యేలా సహకరిస్తున్నట్లు వెల్లడించారు. తమ స్నేహితుడు లేని లోటును ఎవరూ భర్తీ చేయలేకపోయినా, ఆయన కుటుంబానికి తమ వంతు సహకారం అందించడం ద్వారా స్నేహబంధాన్ని కొనసాగించాలని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ ఆపద సమయంలో ఆర్థికంగా అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులందరికీ మొహమ్మద్ అలీ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడం, కలిసి తిరగడం మాత్రమే కాదని.. ఆపద సమయంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

-వైద్య సేవలతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల తీరుపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు వచ్చే ప్రతి ఒక్కరికీ సకాలంలో అవసరమైన వైద్య సేవలు, మందులు అందేలా సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి" అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ఆస్పత్రి ప్రాంగణం, స్టోర్ రూమ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వైద్య సేవలు అందించే ప్రదేశంలో పరిశుభ్రత అత్యంత ముఖ్యమైనది. ఆస్పత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా స్వచ్ఛంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని సూచించారు. ఔషధాల నిల్వలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు సకాలంలో మందులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై నమ్మకంతో వచ్చేలా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలి. ప్రతి రోగితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చూడాలి" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, డిఎం హెచ్ ఓ వెంకట్, సర్పంచ్ స్థానిక వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ ప్రాధాన్యత

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, సెప్టెంబర్ 18 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్త తరగతి గదులు ఆర్అండ్‌బీ రోడ్డు వరకు సీసీ రోడ్డు పనులు చేపట్టుకు ఆదేశాలు జారీ చేశారు కామారెడ్డి విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి భవిష్యత్తుకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు నోట్‌బుక్స్, కాలేజ్ బ్యాగులు, స్పోర్ట్స్ షూస్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన షబ్బీర్ అలీ, వారి విద్యాభ్యాసం, కళాశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1,100 మంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కళాశాలలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల అభివృద్ధి కోసం కొత్త తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని షబ్బీర్ అలీ తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని కళాశాల నుంచి ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని అత్యవసరంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పది రోజుల్లోగా సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు అందించే కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్, స్టడీ మెటీరియల్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ వంటి అవసరాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నారని షబ్బీర్ అలీ అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి తన వద్దే ఉంచుకుని పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఐటీఐ సెంటర్ల అభివృద్ధి వంటి చర్యలు చేపడుతూ విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు, క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు ప్రియాంక సంతోష్, వనిత రామ్మోహన్, అంజాద్, వాజీద్, మజీద్, సిద్ధిఖీ, గణేష్, చిట్టిబాబు, భూపతి, సత్యం, సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, మోహన్ రెడ్డి, వైద్య కిషన్, నౌసిలాల్, గణేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పున్నమి రాజేశ్వర్, వార్డు ప్రజలు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీకి 25 వేల సహాయం అందజేసిన సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు

తెలంగాణ పత్రిక్ (కల్వకుర్తి)



వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామంలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు 25,000 వేల రూపాయలను విరాళం అందజేశారు. డీజే సౌండ్ బాక్సుల కోసం ఈ మొత్తాన్ని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. భజన కీర్తనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గణేష్ ఉత్సవాలు గ్రామంలో ఐక్యత, భక్తిభావాన్ని పెంపొందించేలా నిర్వహించాలని, యువతతో పాటు గ్రామస్తులందరూ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌదర్పల్లి గ్రామ ఉప సర్పంచ్ దొబ్బల రాజీవ్, వార్డు సభ్యులు భరత్, దొబ్బల మహేష్, దొబ్బల నరేష్, దొబ్బల వంశీ, రాజేష్‌తో పాటు గ్రామ యువకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పూజారి నాగేశ్వర్ రావు

-న్యాయ, విదేశీ వ్యవహారాల బాధ్యతలు అప్పగింత

,మంగపేట సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం (రిజి. నం. 766/2014) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది పూజారి నాగేశ్వర్ రావును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనకు న్యాయ విభాగంతో పాటు విదేశీ వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా, ప్రస్తుత ములుగు జిల్లా మంగపేట మండలం చెరుపల్లి గ్రామానికి చెందిన పూజారి నాగేశ్వర్ రావు ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. గత 15 సంవత్సరాలుగా హైకోర్టుతో పాటు వివిధ న్యాయస్థానాల్లో 'దిశ లా ఫర్మ్' ద్వారా న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఫ్యామిలీ కౌన్సిలర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భారతదేశంతో పాటు అమెరికా, బ్రిటన్, స్పెయిన్, దుబాయ్, గ్రీస్ తదితర దేశాల్లో కార్యాలయాలను ఏర్పాటు చేసుకుని న్యాయ సేవలను విస్తరించినట్లు సంఘం వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న పరిచయాలు, న్యాయ రంగంలో అనుభవం ఆయనకు అప్పగించిన



బాధ్యతల్లో ఉపయోగపడనున్నాయి.

**సినీ రంగంలోనూ గుర్తింపులి**

న్యాయవాద వృత్తితో పాటు సినీ రంగంలోనూ పూజారి నాగేశ్వర్ రావు తనదైన గుర్తింపు పొందారు. ఇటీవల విడుదలై విజయాన్ని సాధించిన 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రానికి నిర్మాణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వ గద్దర్ అవార్డులు లభించినట్లు తెలిపారు. మరికొన్ని చిత్రాలు ప్రస్తుతం నిర్మాణానికి ముందు దశలో ఉన్నట్లు పేర్కొన్నారు.

**పెరిక సమాజ సేవలోనూ చురుకైన పాత్ర**

పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం ప్రకటించి సమాజ సేవ పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. పెరిక విద్యార్థి వసతి గృహం ట్రస్టు సభ్యుడిగా, పెరిక పరపతి సంఘం సభ్యుడిగా కూడా కొనసాగుతున్నారు. న్యాయ రంగంలో ఆయనకున్న అనుభవం, అంతర్జాతీయ పరిచయాలు, కార్యదక్షత, సమాజ సేవ పట్ల నిబద్ధతను దృష్టిలో ఉంచుకుని న్యాయ, విదేశీ వ్యవహారాల వంటి కీలక బాధ్యతలను అప్పగించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ తెలిపారు. కొత్త బాధ్యతల్లో పూజారి నాగేశ్వర్ రావు సమర్థవంతంగా సేవలందిస్తూ పెరిక సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర సంఘం నాయకులు, కులబంధువులు ఆకాంక్షించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

-బొంరాస్‌పేట్‌లో బీజేపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

తెలంగాణ పత్రిక – కొడంగల్:

బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలోని బూత్ నంబర్ 194, 195 పరిధిలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ చరిత్ర, జాతీయ సమైక్యత, దేశభక్తిని స్మరించుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం, విశ్వకర్మ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బొంరాస్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులు, వారి సహాయకులకు



పండ్లు అందజేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అలాగే విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి చేతివృత్తిదారులు, శ్రమజీవులు, కళాకారుల సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్వర్ సాగర్, నాగురావ్ బాబయ్య నాయుడు,



సిహెచ్. నరసింహులు, మాజీ మండల అధ్యక్షుడు, బూత్ అధ్యక్షుడు మేదరి శేఖర్, గుండు సతీష్, పుట్టి శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, డిప్యూటీ సర్పంచ్ గణేష్ నాయక్, రాజారామ్ రెడ్డి, ఉప్పు జగదీశ్వర్, రాందాస్ నాయక్, శివ, అంజి, తిరుపతి, ఏ. అంజి తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌పై పుస్తకాన్ని నిరసిస్తూ విద్యాసంస్థల మూసివేత

-పుస్తకాన్ని నిషేధించాలని ప్రజా సంఘాల డిమాండ్

-హమారా ప్రసాద్‌ను రాష్ట్రం నుంచి బహిష్కరించాలి

నంగునూరు, సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై హమారా ప్రసాద్ రాసిన పుస్తకాన్ని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దూంపూర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. హమారా ప్రసాద్ రాసిన పుస్తకంలోని అంశాలపై దళిత సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అంబేడ్కర్‌ను అవమానించేలా ఉన్న పుస్తకాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. నిరసనలో భాగంగా గ్రామంలోని పాఠశాలల్లో తరగతులను బహిష్కరించారు. విద్యాసంస్థలను మూసివేయించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. మాల మహానాడు జిల్లా నాయకుడు అల్లిబిల్లి నర్సింగరావు మాట్లాడుతూ పుస్తకాన్ని ప్రభుత్వం వెంటనే నిషేధించాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు, అభ్యంతరకర అంశాలను సహించేది లేదన్నారు. అంబేడ్కర్




గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎంఆర్‌పీఎస్ నాయకుడు చిట్యాల సురేశ్ మాట్లాడుతూ హమారా ప్రసాద్‌ను తెలంగాణ రాష్ట్రం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చర్యలు సామాజిక ఉద్రిక్తతలకు దారి తీయకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం సామాజిక న్యాయానికి పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మగ్దుంపూర్ వార్డు సభ్యులు పాకాల రాకేశ్, బత్తుల ప్రశాంత్, నాయకులు పాకాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా హెచ్చరిక రోడ్డు వేయకపోతే నిరాహార దీక్ష చేస్తా మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఈరోజు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అసెంబ్లీ సాక్షిగా గన్నేరువరం మండలం గుండ్ల పల్లె నుండి కొత్తూరు వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో మానకొండూరు నియోజకవర్గం నియోజకవర్గంలోని రోడ్ల సమస్యలను ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు అసెంబ్లీ సమావేశాల్లో చాలాసార్లు రోడ్ల గురించి ప్రస్తావించడం జరిగింది అని పంచాయతీరాజ్ రోడ్లు భవనాల శాఖల పరిధిలో పలు రోడ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు కాగితాలపై అనుమతులు మంజూరుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా నిధులు విడుదల కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని పేర్కొన్నారు రోడ్డు



నిర్మాణాలు పూర్తి కాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు ప్రభుత్వ ప్రతిష్టకు కూడా కొంత ఇబ్బంది కలుగుతుందని ఆయన స్పష్టం చేశారు గుండ్ల పల్లె కొత్తూరు రోడ్డు నిర్మాణం విషయంలో కాంట్రాక్టర్ పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదని గతంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని కవంపల్లి తెలిపారు సమస్యను పరిష్కరించి పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్లు కోరుతున్నప్పటికీ ఆయన సుమకంగా లేరని సభ దృష్టికి తీసుకెళ్లారు పాత బిల్లులను వెంటనే చెల్లించి గుండ్లపల్లె నుండి పుత్తూరు రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని ఇప్పటికే ఆ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చానని గుర్తు చేశారు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోతే ఆమరనా నిరాహార దీక్ష చేపట్టక తప్పదని ఆయన స్పష్టం చేశారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు

# గణనాథునికి ప్రత్యేక పూజలు

-ప్రగతి యువజన సంఘం మాజీ అధ్యక్షులు...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 18

కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథునికి కాలనీవాసులు అవ గణేష్ కుటుంబ సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే గణనాథుని మండపం వద్దకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం గణనాథునికి నైవేద్యం సమర్పించి, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, కాలనీవాసులను పూజా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

# వాసవి క్లబ్ గణేష్ మండపంలో కుంకుమార్చన పూజలు



కామారెడ్డి ,సెప్టెంబర్ 18 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిబిపేట మండల కేంద్రంలోని వాసవి క్లబ్ లో ప్రతిష్టించిన గణేష్ మండపంలో వాసవి మహిళలు శుక్రవారం ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన పూజలు అర్చకులు శ్రీ మనోజ్ పాండే ఆధ్వర్యంలో నిర్వహించారు, తదుపరి మంగళహారతులు మరియు ప్రసాద వితరణ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైస్ గవర్నర్ భాశెట్టి నాగేశ్వర్, అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డిశెట్టి శ్రీనివాస్, బచ్చు రాజు, బచ్చు చంద్రశేఖర్, తోడుపునూరు సాయిచందు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులపల్లిలో పెను ప్రమాదం. పయనిస్తుండగా పేలిన ఎలక్ట్రికల్ స్కూటీ

మాడుగుల పల్లి//నల్గొండ//సెప్టెంబర్ 18:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని పెను ప్రమాదం తప్పింది ప్రయాణిస్తున్న ఎలక్ట్రికల్ స్కూటీ ఒక్కసారిగా మంటలు చెలరేగి పేలడం జరిగింది. పూర్తి వివరాల ప్రకారం మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన పర్సనబోయిన మధు శుక్రవారం ఎలక్ట్రికల్ స్కూటీపై ఇంటికి వెళ్తుండగా కుక్కడం సమీపంలో ఒక్కసారిగా వాహనం నుంచి మంటలు చెలరేగాయి అప్రమత్తమైన మధు స్కూటీ అపి దిగి పక్కకు వెళ్లాడు కొద్దిసేపటికి స్కూటీ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలడ జరిగింది. వెంటనే స్కూటీ నుండి భారీ మంటలు చెలరేగి వాహనం పూర్తిగా దగ్ధము పోయింది. ఎలాంటి ప్రాణా నష్టం సంభవించలేదు.

# నార్సింగి లో వైద్య అధికారుల తనిఖీలు

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక.




అక్రమ క్లినిక్ లపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వర్ణకుమారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజు నిర్వహించిన తనిఖీల్లో హాఫీజ్పేట్ నార్సింగి సర్కిల్ పరిధిలో రెండు క్లినిక్లను అధికారులు సీజ్ చేశారు. ఆఫీస్ పెట్ లో ఉన్న ఆర్ ఐ ఏ క్లినిక్ డయాగ్నొస్టిక్ సెంటర్లో అనుమతులు లేకుండా రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించి సీజ్ చేశారు. నార్సింగి లో నెమలి నగర్ ప్రియదర్శని క్లినిక్ ను అక్రమంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించి క్లినిక్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా స్వర్ణకుమారి మాట్లాడుతూ చట్టవిరుద్దంగా వైద్యం అందించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా క్లినిక్ లు డయాగ్నొస్టిక్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.

## బోధపురం గ్రామంలో లిస్వచ్ఛత హి సేవ కార్యక్రమం

-సర్పంచ్ ఆధ్వర్యంలోజిపిఎస్ పాఠశాలలో అవగాహన




వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్ 18: తెలంగాణ పత్రిక:



బోదాపురం గ్రామపంచాయతీలోని భోదాపురం జిపిఎస్ స్కూల్ నందు పిల్లలతో ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ కోర్స. నరస ంహారావు. మాట్లాడుతూ గ్రామం లోని ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త శానిటజరీ చెత్త ప్రత్యేక జాగ్రత్త గురించి గ్రామస్తులకు వివరించారు. పిల్లలతో పంచాయతీ సెక్రెటరీ వినోద్. వాటి గురించి వివరంగా పిల్లలతో చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్. సోడి.శరత్ కుమార్.గ అలాగే పాఠశాల ఉపాధ్యాయులు అలాగే గ్రామస్తులు పాఠశాల చైర్మన్ పంచాయతీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పని నిమిత్తం గచ్చిబౌలి వెళ్ళిన మహిళా అదృశ్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక.

గురువారం నాడు ఉదయం పని నిమిత్తం గచ్చిబౌలి వెళు తున్నానని చెప్పి వెళ్లిన మహిళ అదృశ్యం అయిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన పెద్దెటి లావణ్య( 32 )గురువారం నాడు ఉదయం 7 గంటలకు పని నిమిత్తం గచ్చిబౌలికి వెళ్ళింది తిరిగి రాత్రి 9 గంటలు గడిచిన ఇంటికి తిరిగి రాకపోవడంతో తన భర్త సుధాకర్ లావణ్య కు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. లావణ్య తల్లిగారింటికి ఫోన్ చేసి అడిగిన ఎటువంటి ఆచూకీ లభించలేదు చుట్టుప్రక్కల ప్రాంతాలలో వెతికిన బంధువులను సంప్రదించిన ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

## చౌటుప్పల్ ఆర్డీవోకు రైతుల వినతిపత్రం



వలిగొండ మండలం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18:

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామ పరిసరాల రైతులు చౌటుప్పల్ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. గౌరెల్లి--భద్రాచలం నేషనల్ హైవే నిర్మాణం కోసం పోచంపల్లి, వలిగొండ మండలాల్లో భూసేకరణ చేసిన రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. న్యాయమైన పరిహారం నిర్ణయించే వరకు తమ భూముల్లో రహదారి నిర్మాణ పనులు చేపట్టవద్దని రైతులు విజ్ఞప్తి చేశారు. అర్బిట్రేషన్ ద్వారా భూసేకరణ పరిహారాన్ని పునఃపరిశీలించి సముచితంగా న్యాయం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఎకరాకు సుమారు రూ.11 లక్షల నుంచి రూ.29 లక్షల వరకు మాత్రమే నష్టపరిహారం అందించినారని రైతులు తెలిపారు. అదే భూములకు ఓపెన్ మార్కెట్‌లో ఎకరాకు రూ.కోటి నుంచి రూ.3 కోట్ల వరకు విలువ ఉందని పేర్కొన్నారు. కనీసం రూ.38 లక్షల నుంచి రూ.1.20 కోట్ల వరకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. పోచంపల్లి, వలిగొండ మండలాల భూబాధిత రైతులకు నిర్ణయించిన పరిహారాన్ని ప్రస్తుత మార్కెట్ విలువల ఆధారంగా పునఃపరిశీలి ంచాలని కోరారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన, సముచితమైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఆర్డీవోకు వివరించి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం పోచంపల్లి మండలం రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం





-మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తాం: బీఆర్ఎస్ శ్రేణులు

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 18

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి దమ్మపేట మండల కేంద్రంలో గిరిజన, ఆదివాసీ నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు, అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజనులు, ఆదివాసీల సంక్షేమం కోసం చేపట్టిన పలు కార్యక్రమాలను గుర్తుచేశారు. గిరిజనుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషిని తాము గుర్తిస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు గిరిజనులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రావుల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రూప్ సింగ్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, ఉప సర్పంచ్ ముత్తిన రామకృష్ణ, గిరిజన యువజన నాయకులు జారే రామకృష్ణ, పాయం ప్రవీణ్, మండల సీనియర్ నాయకుడు దారా యుగంధర్, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసుబాబు, నియోజకవర్గ యువజన మాజీ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల మాజీ యువజన అధ్యక్షుడు మండవ సత్యనారాయణ, అబ్దుల్ జిన్నా, వెలుగోటి మహేష్, మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు రావూరి వీరయ్య, వార్డు సభ్యులు దారా రాము, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బీసీ మండల నాయకుడు తాళ్ల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు మద్దెల పుల్లారావు, కొలికపోగు కాంతారావు, బండి ప్రసాద్, దండబత్తుల కాంతారావు, కౌలూరి నాగార్జున, కుంట ఏడుకొండలు, మీడియం సురేష్, ఇటిక సంతోష్, మడిపల్లి పోలరావు, మచ్చల వెంకటేష్, గుర్రం వెంకటరామయ్య, బేతి విరస్వామి, మారుతి మహాలక్ష్మయ్య, చిక్కాల రవీంద్ర, తోట శ్రీను, రావుల లక్ష్మణ్, నరేంద్ర, పాయం సంతోష్, మెచ్చు వెంకట్, ఎల్కం నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సహకార ఎన్నికలు నిర్వహించాల్సిందే నామినేటెడ్ వ్యవస్థాపపై గర్జన

జగిత్యాల, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక): జగిత్యాల



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాక్స్ పాలక వర్గాలను నామినేటెడ్ పద్ధతిలో నియమించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జి వో నెంబర్ - 432 రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను వ్యతిరేకిస్తూ జగిత్యాల జిల్లా సహకార సంఘాల చైర్మన్ల ఫోరం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సహకార వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఎన్నికలను నిర్వహించాల్సిందేనని డిమాండ్ చేశారు. జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫోరం నాయకులు మాట్లాడుతూ సహకార వ్యవస్థకు రైతులే వెన్నుముక రైతుల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని నామినేటెడ్ విధానంతో ప్రభుత్వ పెత్తనం తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు. పాక్స్ లకు ఎన్నికల ద్వారా కాకుండా నామినేటెడ్ పద్ధతిలో నియమించే ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. సహకార సంఘాల నిర్వహణలో రైతులు సభ్యుల భాగస్వామ్యం మరియు ప్రజాస్వామ్య విధానం కొనసాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. సహకార సంఘాలపై రాజకీయ జోక్యం పెరగకుండ రైతుల ప్రయోజ నాలను కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నామినేటెడ్ విధానంపై ప్రభుత్వం పునరాలోచించి ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్‌ను పట్టించుకోని పక్షంలో న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించ డంతో పాటు రైతులు మరియు సహకార సంఘాల సభ్యులను చైతన్య పరిచి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఫోరం నాయకులు తెలిపారు. సహకార సంఘాలపై ఎలాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడకుండ సంఘాల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 సహకార సంఘాల అధ్యక్షులు హైకోర్టును ఆశ్రయించడం జరిగినదని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో జగిత్యాల జిల్లా పాక్స్ చైర్మన్ల ఫోరమ్ అధ్యక్షుడు రాజ సుమన్ రావు సాగర్ రావు, పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, మధుసూదన్ రావు, మాధవరావు తదితర ఫోరం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల పర్యటనలో తహశీల్దార్

-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

-ప్రజల సమస్యలపై ఆరా

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 18





దమ్మపేట: మండలంలోని పూసుకుంట, కట్కూరు గ్రామాల్లో డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, ఇళ్ల నిర్మాణ పురోగతిపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పరిశీలన గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందుతున్న విద్యా బోధన, ఇతర సౌకర్యాలపై వివరాలు తెలుసుకు న్నారు. ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా ఆరా అనంతరం గ్రామస్తులతో మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మండల రెవెన్యూ పరిశీలకుడు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం

-జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి

కామారెడ్డి, సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డిజిల్లా శాఖ కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఎంపీడీవోలు, తహశీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు ఎన్. వై. గిరి తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులందరూ తమకు సమీపంలోని ఎంపీడీవో లేదా తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. జాబితాలో ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 19న ఓటర్ల జాబితా ప్రచురణతో పాటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 24న నామినేషన్ల స్వీకరణ, సెప్టెంబర్ 25న నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 26న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించడంతో పాటు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ తేదీ ను తాత్కాలికంగా అక్టోబర్ 4వ తేదీగా నిర్ణయించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రతి కార్యక్రమంలో ముందువరుసలో... ప్రజలతో మమేకమవుతున్న మాజీ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్







జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక ):

పట్టణంలో జరిగే వివిధ సామాజిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ చురుకుగా పాల్గొంటూ ముందువరుసలో నిలుస్తున్నారు. కార్యక్రమం ఏదైనా ప్రజలతో కలిసి ఉండటం, నిర్వాహకులను కలవడం, కార్యక్రమాల నిర్వహణలో భాగస్వామ్యం కావడం ద్వారా తనదైన గుర్తింపును కొనసాగిస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వారి అభిప్రాయాలను వినడం, అవసరమైన సందర్భాల్లో తన వంతు సహకారం అందించడం ద్వారా స్థానికులతో సన్నిహితంగా మెలుగుతున్నారు.

**పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రత్యేకంగా పాల్గొంటూ...**

జగిత్యాల పట్టణంలో ఇటీవల జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక మండపాల కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు, దేవాలయ ఉత్సవాలు తదితర కార్యక్రమాలకు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరవుతున్నారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటూ నిర్వాహకులను అభినందిస్తున్నారు. భక్తులు, యువత, కాలనీ ప్రజలను కలుసుకుని కార్యక్రమాల గురించి తెలుసుకుంటున్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించడం, సేవా కార్యక్రమాల నిర్వాహకులను అభినందించడం వంటి కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం అవుతున్నారు. పండుగలు, ఆధ్యాత్మిక వేడుకలు ప్రజలను ఒకచోట చేర్చి ఐక్యతను పెంపొందిస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని ఆమె పేర్కొంటున్నారు.

**ప్రజల మధ్యే ఉంటూ... స్థానికులతో ఆత్మీయంగా**

కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే చిన్నా, పెద్దా కార్యక్రమాలకు హాజరవుతూ స్థానికులతో ఆత్మీయంగా మెలుగుతున్నారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలను పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. తమ ప్రాంతానికి సంబంధించిన సమస్యలు, అవసరాలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకువస్తున్న సందర్భాల్లో తనకు సాధ్యమైన వాటిని తెలుసుకుని సంబంధిత అంశాలపై చర్చిస్తున్నారు. మహిళలు, యువత, వృద్ధులు, వివిధ వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడటం ద్వారా అన్ని వర్గాలతో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. కార్యక్రమాల్లో పాల్గొన్న సమయంలో స్థానికులు ఆమెను ఆత్మీయంగా పలకరిస్తూ తమ సమస్యలు, అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

**పదవి ఉన్నా లేకపోయినా... ప్రజల మధ్యే**

మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు, పదవి అనంతరం కూడా అదే విధంగా ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటుండటం గమనార్హం. పదవి అనేది ప్రజలకు సేవ చేయడానికి లభించే ఒక అవకాశం మాత్రమేనని, ప్రజల మధ్య ఉండటం, వారి సమస్యలను తెలుసుకోవడం ఎప్పటికీ ముఖ్యమని ఆమె పలుమార్లు పేర్కొంటున్నారు. అధికారిక పదవి లేకపోయినా ప్రజా కార్యక్రమాలకు దూరంగా ఉండకుండా పట్టణంలో జరిగే కార్యక్రమాలకు హాజరవుతూ సామాజిక కార్యక్రమాల్లో తన భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నారు. దీంతో వివిధ కార్యక్రమాల నిర్వాహకులు ఆమెను ఆహ్వానిస్తూ తమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నారు.

**నిర్వాహకులకు ప్రోత్సాహం... కార్యక్రమాలకు మరింత ఉత్సాహం**

గణేష్ ఉత్సవాలు, అన్నదానాలు, దేవాలయ కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలకు హాజరైన సందర్భంగా నిర్వాహకులను అభినందిస్తూ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు. యువత ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని వారిని ప్రోత్సహించడం, సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించడం ద్వారా నిర్వాహకులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ప్రతి కార్యక్రమంలో ముందువరుసలో కనిపిస్తూ ప్రజలతో కలిసిమెలిసి ఉండే తీరు స్థానికుల దృష్టిని ఆకర్షిస్తోంది. కార్యక్రమం ముగిసే వరకు అక్కడే ఉండి నిర్వాహకులు, స్థానికులతో మాట్లాడటం ద్వారా తనకు ప్రజలతో ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు.

**ప్రజలతో మమేకమే లక్ష్యంగా...**

జగిత్యాల పట్టణంలో సామాజిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు ఎక్కడ జరిగినా వాటిలో తనవంతు భాగస్వామ్యం అందించేందుకు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ముందుకు వస్తున్నారు. ప్రజల మధ్య ఉండటం, వారి సంతోషాల్లో భాగస్వామ్యం కావడం, అవసరమైన సందర్భాల్లో వారికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తూ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దీంతో పట్టణంలో జరిగే పలు కార్యక్రమాల్లో ఆమెకు ఆహ్వానాలు అందుతున్నాయి. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ సామాజిక కార్యక్రమాలకు అండగా నిలుస్తున్న మాజీ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామిగా కొనసాగుతున్నారు.

# శంషాబాద్ చేరుకున్న తీన్మార్ మల్లన్న పాదయాత్ర





రాజేంద్రనగర్ ప్రతినిధి , సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక.

తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్ర హైదరాబాద్ నుంచి శంషాబాద్ కు చేరుకుంది. స్థానికంగా ఉన్న టీ పాయింట్ వద్ద కాసేపు అయన అందరితో మమేకమై మాట్లాడుతూ కాఫీ తాగుతూ అక్కడికి వచ్చిన సామాన్య ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా శంషాబాద్ ప్రాంతంలో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల దుస్థితి, నిత్యం తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, తాగునీటి కొరత వంటి సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అలాగే బహదూర్ గూడ భూముల వివాదం, యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంపైనా ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను ఓపిగ్గా విన్న తీన్మార్ మల్లన్న... వాటన్నింటినీ నోట్ చేసుకున్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. తాను ప్రజల పక్షాన ఉంటానని, వారి గొంతుకై పోరాడుతానని, ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి పాదయాత్రను కొనసాగించారు.

# ఓ నా సిద్ధయ్య ప్రోమో రిలీజ్







రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక.

సిద్ధు రెడ్డి, కాత్యాయని జసనా జంటగా నటిస్తున్న ఫోక్ సాంగ్ "ఓ నా సిద్ధయ్య" ప్రోమో రిలీజ్ ఫంక్షన్ శంషాబాద్ మల్లికా కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు.. కందకట్ల క్రియేషన్స్ బ్యానర్ పై రామ్ అద్నాన్ లిరిక్స్ ఓ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ ఫోక్ సాంగ్ కు కళ్యాణ్ కీస్ సంగీతం అందించారు. రామ్ అద్నాన్ ఓ శ్రీనిధి ఈ పాటను ఆలపించారు. ప్రోమోలో సిద్ధు రెడ్డి, కాత్యాయని జసనా మధ్య సాగే సరదా సన్నివేశాలు, అరటి గెల, కూరగాయల సంచితో ఉన్న ఫోక్ లుక్ ఆకట్టుకుంటోంది. పల్లెటూరి వాతావరణంలో సాగే ఈ ప్రేమ కథ ప్రేక్షకులను అలరించేలా ఉంది. ఈ పాట పూర్తి వీడియో త్వరలో తోట సిద్ధు రెడ్డి అఫీషియల్ యూట్యూబ్ ఛానల్ లో విడుదల కానుంది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నాయకులు మహేందర్ రెడ్డి, గణేష్ గుప్తా, సినీ నటులు గాయకులు పాల్గొన్నారు.

## ఏదిర పి హెచ్ సి ని పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి

**-వైద్య ఆరోగ్య సేవలపై వివరాల సేకరణ**



వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్ 18. తెలంగాణ పత్రిక ::

వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐ టి డి ఏ. ఏటూరు నాగారం. ప్రాజెక్ట్ అధికారి లేనిన్ వత్సల్ లోప్పో ఐఏఎస్. శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య ఆరోగ్య సేవలను పరిశీలించారు. పి హెచ్ సి లోని వివిధ రిజిస్టర్లు రికార్డులను పరిశీలించి మందుల నిల్వలు లభ్యత ప్రవాసాల వివరాలు ల్యాబో రేటరీ సేవలు. ఇతర ఆరోగ్య సేవలుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారి ఆశీస్ ను ఆసుపత్రి నిర్వహణ వైద్య సేవలు మందుల లభ్యత ల్యాబ్ సేవలు రోగులకు అందిస్తున్న సంరక్షణపై సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను రోగి సంరక్షణ సిబ్బంది స్పందనపై ఆరా తీశారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్స్ కవిత. సాయి. లక్ష్మి ఫార్మసిస్ట్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లోతుకుంట తండాలో వినాయక నిమజ్జనం



బొంరాస్‌పేట్ తెలంగాణ పత్రిక:

మండల కేంద్రంలోనీ లోతుకుంట తండాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగి, ముగింపు సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, ప్రసాద వితరణతో మండపం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చివరి రోజు ఉదయం నుంచే గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. వినాయకుడి విగ్రహాన్ని పూలతో అలంకరించి ప్రత్యేక వాహనంపై ఏర్పాటు చేసి, గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా నిమజ్జన ఊరేగింపు నిర్వహించారు. యువత, మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిగీతాలు, భజనలతో సందడి చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు నినాదాలు చేస్తూ గణనాథుడికి వీడ్కోలు పలికారు. నవరాత్రుల సందర్భంగా మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భక్తులు క్రమశిక్షణ పాటించారు. వినాయక నిమజ్జనంతో తండాలో నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంతో తండాలో సందడి వాతావరణం నెలకొంది.

## అమర ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలి



కామారెడ్డి, సెప్టెంబర్ 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

డాక్టర్ అంబేద్కర్అమర ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దోమకొండ ఎస్సై కి పలువురు దళితులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బట్టరాముల నిమ్మ వినీత్ భోలేశ్వర్, గజ్జల రవి.డాక్టర్ రాజు కొమ్ము రమేష వార్డు మెంబర్ నర్సింలు నందు స్వామి.జీవన్ ఎల్లం సుమన్ రమేష్ ప్రవీణ్ అశోక్ నవీన్ రాజు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ గుడిలో ఘనంగా కుంకుమ పూజ

ఇల్లంతకుంట సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక





ఇల్లంతకుంట మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శుక్రవారం కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు.వినాయక నవరాత్రుల సందర్భంగా నిర్వహిం చిన ఈ పూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ కమిటీ కోరింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

తానూర్:18సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

తానూర్ మండల వ్యాప్తంగా పలు చోట్ల శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ అజీముద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో పనుల కారణంగా,అలాగే విద్యుత్ తీగలను సరి చేసేందుకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

## 8వ వార్డులో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

**-ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పోషకాహారం ఎంతో కీలకం: వార్డు కౌన్సిలర్ తోట హరీష్**

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక ):



జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రంలో వార్డు కౌన్సిలర్ తోట హరీష్ అధ్యక్షతన పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తోట హరీష్ మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి, వారి బరువు, ఎత్తు తదితర ఆరోగ్య వివరాల నమోదుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ కవితా రాణి హాజరై పోషణ మాసం ప్రాధాన్యతను వివరించారు. కిశోర బాలికల దశ నుంచి గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ముఖ్యంగా తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి కీలకమైన మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. పౌష్టికాహారంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి, పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చి అందించే భోజనం తీసుకునేలా కుటుంబ సభ్యులు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెన్నమ నేని కృష్ణ రావు, బోయిని పల్లి శ్రీధర్ రావు, వావిలాల నాగరాజు, రాజేశ్వర్ రెడ్డి, వావిలాల రమేష్, అంగన్వాడీ సూపర్వైజర్ కవితా రాణి, టీచర్ గాయత్రి, ఆయా, తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజ కార్యక్రమం అన్నదానం

కామారెడ్డి, సెప్టెంబర్ 18 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో లయన్స్ యూత్ వద్ద అన్నదానం కార్యక్రమం. గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని. లయన్స్ యూత్ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. 15 సంవత్సరాల నుండి గణేష్ నవరాత్రుల ఉత్సవాలు భజన భక్తి పాటలు. భక్తిశ్రద్ధలతో 9 రోజులు గణనాధునికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ యూత్ సంఘ సభ్యులు మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకొని ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. గణనాధుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్నప్రసాద వితరణకు వారికాడి చంద్రకాంత్ రావు దాతగా వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో లయన్స్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**- డి సి ఈ బి చైర్మన్ భగవంతరావు.**

**- ఉత్సాహంగా సాగుతున్న జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు.**

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 18

విద్యార్థులకు విద్య ఒక్కటే పరమవది కాదని క్రీడల్లోనూ రాణించాలని డి సి బి ఇ కార్యదర్శి భగవంతయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల్లో భాగంగా శుక్రవారం అండర్ 17 బాలుర విభాగంలో ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిబి చైర్మన్ హాజరై మాట్లాడారు. జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటి జోనల్, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ప్రతిభ చాటాలన్నారు. పాఠశాల విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించేందుకు ఎస్ జి ఎఫ్ క్రీడలు ముఖ్య భూమిక పోషిస్తాయి అన్నారు. మరో అతిథి జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. క్రీడల్లో పాల్గొనడమే ఒక గెలుపుగా భావించాలని సూచించారు. క్రీడలతో శారీరక అభివృద్ధి, మానసిక ఉల్లాసం కలుగుతాయని తద్వారా చదువులోనూ రాణించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం పోటీల్లో విజేతలకు షీల్డ్ లను పథకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, అంతటి శంకరయ్య, సిహెచ్ శ్రీనివాస్, మాజీ ఎస్జీఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు. ఉదయం జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సంఘ రెఫ్రిస్ బోర్డ్ కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాష్, తదితరులు క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లా స్థాయి జోనల్ పోటీలకు ఎంపిక చేశారు. గత మూడు రోజుల నుంచి ఉత్సాహంగా సాగుతున్న ఈ పోటీల్లో 16 మండలాల నుంచి 576 మంది అండర్ 17 బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల నిర్వహణలో వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న, కే కృష్ణ, కట్ట సంతోష్, డి వీరపాల్ రెడ్డి, ఎండి యూనిస్ పాషా, దత్తాత్రేయ, ఎల్ రమణ, అంతడుపుల శ్రీనివాస్, వి శ్రీలత, బి రాజ్ కుమార్, బి శేఖర్, పి జ్యోతి, రేణుక, రూపా రాణి, కృష్ణవేణి, శ్రీలక్ష్మి, రజిత,రాజు, నాగరాజు







డానిల్ తదితరులు పాల్గొన్నారు. పోటీల విజేతలు... కబడ్డీ విభాగంలో చొప్పదండి మండలం ప్రథమ స్థానం తిమ్మాపూర్ మండలం ద్వితీయ స్థానం సాధించాయి. ఖో ఖో విభాగంలో మానకొండూర్ మండలం ప్రథమ స్థానం చొప్పదండి మండలం ద్వితీయ స్థానం సాధించాయి. వాలీబాల్ విభాగంలో చొప్పదండి మండలం ప్రథమ స్థానం కరీంనగర్ రూరల్ ద్వితీయ స్థానాలు సాధించాయి.

## సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో గణపతిని ప్రతిష్టాపించి ఐదవ రోజు సందర్భంగా

**-ఉచితఅన్నదానం చేసిన పోలీసులు**

కామారెడ్డి, సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వినాయక చవితి పండుగను శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకోవాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ సూచించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రతిష్ఠించిన వినాయక స్వామివారి అన్నదాన కార్యక్రమాన్నిఈ రోజు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాలకు చెందిన వినాయక ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్సవ నిర్వాహకులకు వినాయక చవితి వేడుకలను సాంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా డీజే లు మరియు అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగించకుండాప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించాలని అవగాహన



కల్పించారు. అలాగే నిమజ్జన ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల మధ్య లిశాంతి, సామరస్యం మరియు సోదరభావం.కొనసాగించే విధంగా పండుగను జరుపుకోవాలని పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో: ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు. సదాశివనగర్ సిఐ వీరయ్య. సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్. తాడ్వాయి ఎస్సై నరేష్ .గాంధారి ఎస్సై మహేందర్ సదాశివనగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సదాశివనగర్‌కు చెందిన శ్రీ రాజు గురుస్వామి కిలి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమానికి.గ్రామ సర్పంచ్లు ,దాతలు, భక్తులు, నిర్వాహకులు మరియు గ్రామ ప్రజలందరికీలి సదాశివనగర్ పోలీస్ స్టేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# గణపతి నిమజ్జనం ఎప్పుడు చేయాలి






**-ఎలా చేయాలి ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి, సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భాద్రపద మాసంలో వినాయక చవితి నాడు మండపంలో పె ట్టిన వినాయకుడిని ఎప్పుడు నిమజ్జనం చేయాలి? అనే సం దేహం కలుగుతోంది. బేసి సం ఖ్య 3 లేదా 5 లేదా తొమ్మిది లేదా 11 లేదా 13 వచ్చే విధం గా నిమజ్జనం చేస్తారు. అయి తే ఆ రోజు అమావాస్య కానీ శుక్రవారం కానీ మంగళవారం కానీ లేకపోతే నిమజ్జనం చేయ డానికి వెనుకంజ వేస్తారు.నిమ జ్జనంచేసే రోజు ఉదయం సాయంత్రం రెండూ పూజలు చేసి తీర్థప్రసాదాలు ఇంట్లో ఉన్న అందరూ తీసుకోవాలి. “యథా స్థానం ప్రవేశ్యామి” ప్రవేశయామి పూజార్థం పున రాగమనాయచ అనే మంత్రా న్ని చదువుతూ శ్వాస తీసి పీల్చాలి. దీని అర్థం స్వామి నీ స్వస్థలానికి వెళ్లి మళ్లీ పూజ కు రమ్మని అనుగ్రహించు. ఆ తర్వాత పత్రాల్లోని ఆకులను తీసుకొని వాటికి పసుపుపూసి దారంతో చేయి కట్టుకొని ఆ తర్వాత నిమజ్జనానికిపూనుకో వాలి. మీ ఇంటి వద్ద కాలువ, లేదా చెరువు లేకపోతే ఇంటి వద్దనే నిమజ్జనం చేసుకోవాలి. వర్షం వస్తే ఇంట్లోనే ఏదైనా తొ ట్టి లో చేసుకుంటే దాని ముం దూ ముగ్గులు వేసి పసుపు కుంకుమ పూలు అక్షతలు చల్లి దానికి నమస్కారం చేసి వినా యక విగ్రహాన్ని ఆ నీటిలో మె ల్లగా ముంచాలి. నిమజ్జనం చేసేటప్పుడు దీపాలు వెలుగుతూ ఉండాలి. దీపం కొండెక్కిన సమయంలోచేయకూడదు. స్వామి వారిని రెండు చేతుల్లో కి తీసుకోవాలి. ఇలా నదిలో లేదా చెరువులో లేదా ఇంట్లో నిమజ్జనంచేసే సమయంలో ఈ మంత్రం చదవాలి.శ్రీ గణేశ ఉద్వాసనాయః మి శోభనార్థం పునరాగమనాయచ అం టూ మంత్రం చదువుతూ నిమజ్జ నం చేయాలి. నిమజ్జనం చేసి పత్రిని పూలదండ లను ఇతర వస్తువులను ఏమి చేయాలనే సందేహం రావచ్చు. దాన్ని ఇం టి ఆవరణలో చిన్న గొయ్యి తీసి దానికి పూజ చేస్తే సరిపో తుంది. వినాయకుడిని నిమ జ్జనం చేసేటప్పుడు గణేషుడిని విసిరివేయరాదు. రెండు చేతు ల్లో పట్టుకొని చాలా జాగ్రత్తగా నిమజ్జనం చేయాలి. పసుపు గణపతిని ఏదైనా చెట్టు మొద ట్లో పెట్టాలి కానీ తులసి చెట్టు మొదట్లో అసలు పెట్టకూడదు. ఎందుకంటే గణపతికి తులసి కి వైరం ఉంది. అంతేకాదు సా ధారణ సమయంలో తులసి ఆకులతో ఏ పరిస్థితిలోనూపూ జించకూడదు. కేవలం వినా యక చవితి నాడు మాత్రమే పూజలో వాడవచ్చు. నిమ జ్జనం రోజు ఈ రెండు మం త్రాలు తప్పకుండా చదవాలి. శ్రీ గణేశ విసర్జన మంత్రం యాంతుదేవగణాస్సర్వేపూజామాదాయమామకీమ్ । ఇష్టకామప్రసిద్ధ్యర్థం పున రాగమనాయ చ శ్రీ గణేశ విసర్జన మంత్రం గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థానే పరమేశ్వర । మమ పూజాం గృహీత్వేమాం పునరాగమనాయ చ”అంటూ పవిత్రంగా నిమజ్జనం చేసి తన పూజంటే క్షమించమని ఆ భగవంతుడ్నిఅడిగిప్రార్థించాలి.చాలా మంది మండపల వద్ద మద్యం మత్తు,వచ్చే పదా ర్థా లు సేవించి డి.జెలేదా బ్యాండ్ మేళం వారు కూడాతాగివాయిస్తారు. భక్తి కన్నా ఏ అర్ధరాత్రి ప్రారంభించి తెల్లవారి రాత్రులు నిమజ్జనంచేస్తున్నారు.అసలైన భక్తి నశించి ఆర్భాటాలు ఎక్కు వ అవుతున్నాయి.భజనలు దైవ కీర్తనలు తో ఆగమనం, నిమజ్జనం చెయ్యాలి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న "హమారా ప్రసాద్"పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి, సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో. దేశ అత్యున్నత చట్టమైన భారత రాజ్యాంగాన్ని రచించి, కోట్లాది మంది ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు,దేశానికే గర్వకారణమైన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై "హమారా ప్రసాద్" (రాష్ట్రీయ దళిత సేన వ్యవస్థాపకుడు అని చెప్పుకునే వ్యక్తి) గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా మరియు బహిరంగంగా అత్యంత అనుచిత, అవమానకరమైన మరియు హేయమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ



సందర్భంగా అంబేద్కర్ మాజీ అధ్యక్షుడు బండ రాజనర్స్ మాట్లాడుతూ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఉన్న దళిత, బహుజన మరియు ప్రజాస్వామ్యవాదుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయి. సమాజంలో వివిధ వర్గాల మధ్య శతృత్వాన్ని, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగానూ, శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించే విధంగానూ ఆయన ప్రవర్తన ఉంది. అంబేద్కర్ పై ఇటువంటి దుష్ప్రచారం చేయడం దేశ ద్రోహంతో సమానం.కావున, ఈ విషయంలో తక్షణమే స్పందించి, అంబేద్కర్ ని మరియు రాజ్యాంగాన్ని అవమానించిన హమారా ప్రసాద్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అధ్యక్షులు సుంకరి రవికుమార్ ఉపాధ్యక్షులు గద్దల రాజు. అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుడు కొట్టూరి లింగయ్యనేత్రాలు దానం

ఓదెల సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని కొమిరె గ్రామానికి చెందిన కొట్టూరి లింగయ్య 95 సంవత్సరాల అనారోగ్యంతో మరణించడంతో కుటుంబ సభ్యులు తన తండ్రి చనిపోయిన ఇంకో ఇద్దరికీ చూపులు కలిగించాలనే ఉద్దేశంతో సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులను ఆశ్రయించడంతో సదా ఆశయ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి ఆధ్వర్యంలో వాసన్ ఐ బ్యాంకు టెక్నీషియన్ చందు మృతి చెందిన లింగయ్య నేత్రాలను సేకరించి హాసన్ హై బ్యాంక్ హైదరాబాద్ పంపించారు దీనికి సహకరించిన భార్య



భూలక్ష్మి కుమారులు. రాజయ్య శ్రీనివాస్ భార్య



కోడళ్ళు పద్మ లత మనుమలు మనుమరాళ్లకు సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు

# క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

-గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా రంగం అభివృద్ధే లక్ష్యం
-ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం, స్టేడియం అభివృద్ధి పనులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం పరిశీలించారు. అధికారులతో కలిసి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. అందుకే తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడా రంగానికి కొత్త ప్రాధాన్యత లభిస్తోందని షబ్బీర్ అలీ గారు అన్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు యువతకు మెరుగైన శిక్షణ, అవసరమైన సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సరైన వేదిక, శిక్షణ లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు మంచి పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు. కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియాన్ని కూడా ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం కృషి చేస్తోందని షబ్బీర్ అలీ గారు తెలిపారు. ఇండోర్ స్టేడియం నిర్మాణంతో వివిధ క్రీడలకు ఏడాది పొడవునా శిక్షణ పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు. కామారెడ్డి యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేస్తామని షబ్బీర్ అలీ గారు స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు ప్రియాంక సంతోష్, వనిత రామ్మోహన్, కౌన్సిలర్లు అంజాద్, వాజీద్, మజీద్, సిద్ధికి, గణేష్, చిట్టిబాబు, భూపతి, సత్యం, సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, మోహనరెడ్డి, వైద్య కిషన్, నౌసిలాల్, గణేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మాజీ గ్రంధాలయ చైర్మన్ పున్నమి రాజేశ్వర్ వార్డ్ ప్రజలు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ఆరు నెలలకు పైగా రేషన్ తీసుకోలేదా

-అయితే రేషన్ నిలిపివేతే

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18 న్యూస్ డెస్క్:

రేషన్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన ఆదేశం జారీ చేసింది.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ పీడీఎస్ పథకం వచ్చే నెల నుంచి అమలులోకి రానుంది.దీనితో రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో రేషన్ కార్డులు రద్దు కానున్నాయి.కనీసం ఆరు లక్షలకు పైగా కార్డులు రద్దు కానున్నాయని సమాచారం.ఆరు నెలలకు పైగా రేషన్ తీసుకోని కార్డుదారులపై ఈ ప్రభావం పడనుంది.ఆరు నెలలకు పైగా ఉపయోగించని కార్డులు 16 లక్షలకు పైగా ఉన్నాయి. ఉపయోగించని కార్డులను యాక్టివేట్ చేయడానికి,కేవైసీని అప్‌డేట్ చేయాలి.స్మార్ట్ పీడీఎస్ అనేది రేషన్ కార్డు సభ్యుల సమాచారాన్ని కేంద్రంగా నిల్వ చేయడానికి,క్షేత్రస్థాయి వరకు పంపిణీని పూర్తిగా పర్యవేక్షించడానికి రూపొందించిన ఒక ప్రాజెక్ట్.



ఆరు నెలలుగా రేషన్ తీసుకోలేదా

ఈ చర్యలు ప్రధానంగా ఆరు నెలలకు పైగా రేషన్ తీసుకోని వారిని ప్రభావితం చేస్తాయి.ఆరు నెలలకు పైగా తమ రేషన్ వాటాను తీసుకోని వారి కార్డులు నిలిచిపోయే అవకాశం ఉంది.దీని తర్వాత కార్డులోని సభ్యులందరూ మూడు నెలల్లోగా ఇ-కెవైసిని పూర్తి చేయాలి.అప్పుడే రేషన్ పంపిణీని తిరిగి పొందవచ్చు.అంతేకాకుండా, ఒకే వ్యక్తి ఏదైనా రాష్ట్రంలో ఒకటి కంటే ఎక్కువ కార్డులలో ఉన్నారా లేదా అనే విషయాన్ని కూడా ఇది గుర్తిస్తుంది.ఒకవేళ అలా ఉంటే,వారి కార్డులు నిలిచిపోయే అవకాశం ఉంది.వారు మూడు నెల్లోగా వఖ్‌జని కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ దశలో ఏ రేషన్ కార్డును ఉంచుకోవాలో నిర్ణయించి, మిగిలిన వాటి నుండి వారి పేరును తొలగించాలి.ఈ చర్యలు స్మార్ట్ పీడీఎస్ పథకం మొదటి దశలోని పసుపు,గులాబీ వర్గాలపై ప్రభావం చూపుతాయి.కేరళలో ఈ వర్గాలలో సుమారు 45,000 కార్డులు, 66,000 మంది లబ్ధిదారులు ఉన్నారు.వీరికి ఆరు నెలలకు పైగా రేషన్ అందలేదు.లక్షలాది నీలం, గోధుమ,తెలుపు కార్డులుదారులు కూడా ఆరు నెలల నుంచి రేషన్ తీసుకోలేదని అధికారులు గుర్తించారు.దీంతో వారి కార్డులను నిలిపివేసే అవకాశం ఉంది.

## జల సంరక్షణపై అవగాహనకు జల మహోత్సవం



బొంరాస్ పేట్ – తెలంగాణ పత్రిక:

మండల కేంద్రంలోనీ లోతుకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో జల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటి ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు జల వనరుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం, వర్షపు నీటిని సాధ్యమైనంత వరకు నిల్వ చేసుకోవడం, గ్రామ పరిధిలోని నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. భవిష్యత్‌లో నీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే జల సంరక్షణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జల మహోత్సవ కార్యక్రమంలో లోతుకుంట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ శాంతిబాయి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని, గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో భాగంగా జల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు.

## మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



కామారెడ్డి ,సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశానుసారం బిబిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా మెట్టు సుమలత మరియు రాజయ్య లకి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు సుతారి రమేష్, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమా గౌడ్ నాయకులు అరుణ్ శర్మ, మ్యాదరి స్వామి, సత్తయ్య, సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకమలం వికసించిన వేళ 25 దీపాలతో ప్రత్యేక దీపారాధన

-మోదీ జన్మదినం సందర్భంగా బ్రహ్మకమలం వద్ద ఆశీర్వాద దీపం వెలిగించిన ఉప్పు జగదీశ్వర్

బొంరాస్ పేట్ – తెలంగాణ పత్రిక:



బొంరాస్‌పేట్ మండలంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బొంరాస్‌పేట్ మండలంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మకమలం వికసించిన సమయంలో ఉప్పు జగదీశ్వర్ ఆధ్వర్యంలో 25 దీపాలతో ప్రత్యేకంగా దీపారాధన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్‌లోనూ దేశానికి సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. బ్రహ్మకమలం వికసించే సమయంలో దీపాలను వెలిగించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా ఉప్పు జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రకృతి పరంగా విశేషంగా భావించే బ్రహ్మకమలం వికసించిన వేళ దీపారాధన చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.